
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబ్‌నగర్
శనివారం 12, ఆగస్టు 2017, పేజీలు 20



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు(ఫైల్)



నిధులు ఫుల్..
పనులు నిల్

- సెల్ఫ్‌లో మూలుగుతున్న పనులు
- ఉపాధి హామీలో రూ.550 కోట్ల పనుల గుర్తింపు
- రూ.221 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయం
- నేటికీ రూ.70 కోట్లు కూడా ఖర్చు చేయని వైనం
- హరితహారం మినహా మిగతా పనులు బంద్
- వర్షాభావంతో ప్రత్యామ్నాయం కోరుతున్న జనం

ఉపాధి కూలీలకు పనులు కల్పించేందుకు వందల కోట్లు సెల్ఫ్‌లో మూలుగుతున్నాయి... పదుల సంఖ్యలో వివిధ రకాల పనులను గుర్తించి నిధులు కేటాయించారు.. కానీ క్షేత్రస్థాయిలో ఒకే ఒక్క పనితో సరిపెడుతున్నారు.. అది కూడా అరకొర మందితో చేయించడం వల్ల పథకం నత్తనడకన సాగుతోంది.. ఇది జిల్లాలో ఉపాధిహామీ పథకం పనితీరు. లక్షల్లో కూలీలకు జాబ్‌కార్డులున్నా వేలల్లో మాత్రమే పనులకు వస్తున్నారు. ఎన్నో పనులను గుర్తించినా సెల్ఫ్‌కే పరిమితమవుతున్నాయి.

3

- మహబూబ్‌నగర్

వరుణుడి కరుణ కోసం
యువకుడి సాహసం

- 160 మీటర్ల ఎత్తు నుంచి 3 కిలోమీటర్ల కిందికి పొర్లుదండాల ప్రదక్షిణలు ● శివాలయంలో శివుడికి జలాభిషేకం

7



పొర్లుదండాల ప్రదక్షిణలు నిర్వహిస్తున్న రవితేజ

ఆదివాసీలే..
ఆరాధ్య దైవాలు

- తుదిశ్వాస వరకు చెంచుల కోసమే జీవిస్తా
- వారి హక్కుల కోసం అంకితభావంతో పనిచేస్తా
- టీచర్ కావాలనుకొని డాక్టర్ నయ్యాను
- చెంచులోకం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రాంకిషన్

వార్త మధ్య పేజీల్లో..



- రాజస్థాన్ గొర్రెలపై అధ్యయం చేయాలని ముందే సూచించిన ఆంధ్రజ్యోతి
- కర్ణాటకలో గొర్రెల కొరత ఉండడంతో ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం
- రాజస్థాన్ లో అధ్యయనం చేస్తున్న జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు
- రెండు లక్షల గొర్రెలు లభించే అవకాశం
- నాణ్యమైన ఉన్ని, మాంసం ఉత్పత్తులిస్తాయనే అంచనా
- ఈనెల 14న జిల్లా కలెక్టర్‌కు నివేదిక
- కలెక్టర్ ఆమోదంతో జిల్లా అవసరాలకు కొనుగోలు

గొర్రెల పథకంలో
రాజస్థాన్ రాజసం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకంలో రాజస్థాన్ రకం ప్రత్యేకంగా నిలవనుంది. పథకం ప్రారంభం నాటికి పక్కనున్న కార్ణాటకలో కొనుగోలు చేశారు. అక్కడి గొర్రెలు ఆశించిన విధంగా లేకపోవడం... పెంపకందారులు ఆసక్తి చూపకపోవడం... జిల్లా అవసరాలు తీరకపోవడం.. అమ్మకందారులు అధిక ధరలు నిర్ణయించడం లాంటి సమస్యలు ఎదురయ్యాయి. అప్పటికీ వేలాది యూనిట్లను పంపిణీ చేశారు. ఇంకా లక్ష్యం సుదూరంగా ఉండటంతో రాజస్థాన్ గొర్రెలు అనువుగా ఉంటాయని అత్యధిక మాంసం, ఉన్నితో అందుబాటు ధరల్లో లభిస్తాయని ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనాల ద్వారా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించింది. ఈ మేరకు జిల్లా అధికారులు, పెంపకందారుల యూనియన్ నాయకులు రాజస్థాన్ లో గొర్రెల కొనుగోలుపై అధ్యయనం చేస్తున్నారు. వారు ఇచ్చే నివేదికను బట్టి జిల్లా కలెక్టర్ ఓ నిర్ణయం తీసుకోనున్నారు. అంతా సవ్యంగా సాగితే అక్కడి గొర్రెలు ఈ పథకానికి మంచి ఆసరా కానున్నాయి.

● మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి

రాజస్థాన్ లోని జైసల్మేర్‌లో గొర్రెల మందలను పరిశీలిస్తున్న పశువైద్యాధికారులు, యూనియన్ నాయకులు

10,11





ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి

● డా. ఉషారాణి, సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్ (కమ్యూనిటీ మెడిసిన్ విభాగం) హెచ్ఓడీ



మహబూబ్‌నగర్ (వైద్య విభాగం): జిల్లాలో ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడం లేదని, పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ప్రాణాపాయ స్థితికి వచ్చినప్పుడు మాత్రమే ఆలోచిస్తున్నారని, అందువలన ప్రజారోగ్యంపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ మెడికల్ కళాశాల కమ్యూనిటి మెడిసిన్ విభాగం హెచ్ఓడీ డాక్టర్ ఉషారాణి తెలిపారు. తమ విభాగం ద్వారా అందిస్తున్న సేవలు, చేపడుతున్న కార్యక్రమాలపై ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

ప్రజల ఆరోగ్యంపై మీ విభాగం ద్వారా ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారు?

సామాజంలో ప్రజల ఆరోగ్యానికి సంబంధించి అవగాహన కల్పించడంతో పాటు, వస్తున్న వ్యాధులపై సర్వే చేసి అందుకు గల కారణాలు, తీసుకోవాల్సిన చర్యలపై అటు ప్రభుత్వానికి, ఇటు జిల్లా అధికారులకు నివేదిక సమర్పిస్తుంది. అంతేకాకుండా సమాజిక ఆరోగ్యం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఆరోగ్య సంక్షేమ పథకాలు ప్రజలు ఏ విధంగా స్వీకరిస్తున్నారు. ఏవైనా లోపాలు ఉన్నాయా, వాటిని ఎలా సద్వినియోగం చేయాలనే అంశాలపై, రోగాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము.

విద్యార్థులకు క్షేత్రస్థాయిలో కమ్యూనిటి మెడిసిన్‌పై ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు?

మెడికల్ కళాశాల పరిధిలో పట్టణంలోని రామయ్యబౌలి అర్బన్ హెల్త్ సెంటర్, ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనుసంధానంగా ఉన్నాయి. మెడిసిన్ విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం నుంచే తమ విభాగం తరపున కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుంది. విద్యార్థులను క్షేత్రస్థాయిలోని ఆసుపత్రులకు తీసుకెళ్లి అక్కడికి వచ్చే రోగులకు ఎలాంటి వైద్య సేవలు అందించాలి. వ్యాధి రాకముందే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరిస్తాం. కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆరోగ్య సంక్షేమ పథకాలు ప్రజల ఆరోగ్యంపై ఏ మేరకు ప్రభావం చూపుతాయి... కలిగే ప్రయోజనాలపై తెలియజేస్తాం.

మెడికల్ కళాశాలకు అనుసంధానంగా ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ రామయ్యబౌలి, ఎదిర పీహెచ్‌సీల పరిధిలో వ్యాధులపై, ప్రజారోగ్యంపై సర్వే నిర్వహించారా?

తమ పరిధిలో ఉన్న ఆసుపత్రుల ప్రాంతాల్లో ప్రబలుతున్న రోగాలపై సర్వే చేయడానికి కలెక్టర్, ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తాయి. అలాంటి ఆదేశాలు మాకు రాలేదు. వస్తే ఖచ్చితంగా అంటురోగాలు, ఇతర జబ్బులపై పూర్తిస్థాయిలో పరిశీలించి నివేదిక అందించడానికి సిద్ధంగా ఉన్నాం. వ్యాధులపై, ఇతర సేవలపై ఎక్కడికి వెళ్లి సర్వే చేయాలన్నా అందుకు ఎల్లప్పుడు తమ విభాగం అందుబాటులో ఉంటుంది.

కమ్యూనిటి మెడిసిన్ ద్వారా ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు?

ఎస్పీఎం ద్వారా జాతీయ వైద్య, ఆరోగ్య దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం. హెచ్ఐవీ, ఎయిడ్స్, క్షయ, కుష్టు, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, డాక్టర్స్ డే, ఇలా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. అంతేకాకుండా మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ పై కూడా తమ కళాశాలకు అనుసంధానంగా ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్, ఎదిర పీహెచ్ సీలలో ఉండే ఆశాలు, స్టాఫ్ నర్సులకు కూడా అవగాహన కల్పిస్తున్నాం. ఇటీవల తల్లిపాల వారోత్సవాలకు సంబంధించి కూడా కార్యక్రమాలు నిర్వహించాం.

ఇప్పటి వరకు ప్రజారోగ్యంపై తమ విభాగం ద్వారా ఎలాంటి శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు?

తమ విభాగం ద్వారా ఇటీవల ఉమ్మడి జిల్లాల్లోని ఆరోగ్యం పరిధిలోకి వచ్చే డీఎంఅండ్‌హెచ్ వో, ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపాలిటీ శాఖల ఉద్యోగులకు మూడు రోజుల పాటు కలెక్టరేట్‌లో శిక్షణ తరగతులు నిర్వహించాం. త్వరలో మరిన్ని శిక్షణ తరగతులు కూడా ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం.

జనరల్ ఆసుపత్రిని బేబి ఫ్రెండ్లీ హాస్పిటల్ పరిస్థితి ఏమిటి?

జనరల్ ఆసుపత్రిని బేబీ ఫ్రెండ్లీ హాస్పిటల్‌గా చేయాలనే ప్రతిపాదన ఉంది. ఇందుకు ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. ఆసుపత్రి ఎదుట ఓ తల్లి బిడ్డకు పాలు ఇస్తున్నట్లుగా ఉండే విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నాము. అయితే కొంత బడ్జెట్‌తో కూడుకున్నది కావడంతో కొంత ఆలస్యం అవుతుంది.

చిన్నారి

మహబూబ్‌నగర్ (విద్యావిభాగం)

మీ పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు మంచి అవకాశం. పిల్లలు రాణించాలనుకుంటున్న రంగాన్ని గుర్తించడానికి ఇది వేదిక అవుతుంది. పిల్లల్లో ఉన్న నైపుణ్యతను, ప్రతిభను వెలికితీసేందుకు... మనం తెలుసుకునేందుకు ఇది చక్కని ప్రయత్నం. పుస్తకాల్లో వేసిన చిత్రాలకు, రాసిన కవితలకు గుర్తింపు రావడం కష్టం. శుక్రవారంలోపు మీరు మీ పిల్లలు గీసిన చిత్రాలు లేక కవితలు.. ఇలా వారి ప్రతిభకు వన్నెతెచ్చేవి ఏవైనాసరే మాకు పంపించండి.. మీ పిల్లలను ప్రోత్సహించడానికి, బయటివారికి తెలియజేయవచ్చు. పిల్లల్లో మార్పు ఇదే వారి భవిష్యత్ కు ప్రణాళికకు టర్నింగ్ పాయింట్ కావచ్చు. కాబట్టి ఆలస్యం చేయకుండా వారి ప్రతిభకు పట్టంకట్టే ఈ చిన్ని ప్రయత్నం చేయండి.


ప్రపంచ పటం





భార్గవి, 6వ తరగతి విద్యార్థిని

సింహం





మౌనిక 7వ తరగతి విద్యార్థిని


ఇద్దరుచిన్నారులు ఆడుకుంటున్న దృశ్యం





మల్లేశ్వరి, 7వ తరగతి, విద్యార్థిని

పరుగెత్తుతున్న జింకా





అర్చన, 7వ తరగతి, విద్యార్థిని

చిన్నారులూ.. మీ ప్రతిభను తెలియజేయండిలా..

మీలో ఉన్న ప్రతిభను అందరికీ తెలియజేయాలనుందా..? చిత్రలేఖనం, కవితలతో పాటు ఇతర విషయాల్లో ఆసక్తి ఉన్న పదో తరగతిలోపు విద్యార్థులకు ఆంధ్రజ్యోతి ఈ సువర్ణావకాశం కల్పిస్తోంది.. మీరు గీసిన చిత్రం లేదా రాసిన కవిత, మీరు పొందిన ప్రశంసల వివరాలతో పాటు మీ ఫొటో, పేరుతో మా వాట్సప్ నెంబర్‌కు గురువారం లోపు పంపండి.. ప్రతి శనివారం మా పత్రికలోని చిన్నారి శీర్షికలో వాటిని చూసుకోవచ్చు. వాట్సప్ నెంబర్లు : 9550227116, 9441141359

దక్షిణ తెలంగాణపై వివక్ష : కాంగ్రెస్

రాజేంద్రనగర్ : అభివృద్ధిలో ఉత్తర తెలంగాణకే అధిక ప్రాధాన్యమిస్తూ సీఎం కేసీఆర్ ఇతర మిగతా ప్రాంతాలపై వివక్ష చూపిస్తున్నారని, ఈ విషయంలో సీమాంధ్ర పాలకులను మించిపోయారని డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ ధ్వజమెత్తారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. శ్రీరాంసాగర్ పునరుజ్జీవంతో నా జన్మ ధన్యమైందని కేసీఆర్ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇంతకాలం శ్రీరాంనగర్ నిర్వీర్యంగా ఉందా అంటూ ఎద్దేవ చేశారు. కమీషన్ల కోసం కొత్త, పాత ప్రాజెక్టులకు డిజైన్లు మారుస్తూ, వాటికి ఆకర్షణీయమైన పేర్లు పెడుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం జరుగుతుంటే ప్రశ్నించడానికి మంత్రులు, ఎమ్మెల్యేలకు నోరులేదని దుయ్యబట్టారు. తమ తప్పులను కప్పి పుచ్చుకోవడానికి గతపాలకులపై నిందలు వేస్తూ సిగ్గు లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. వనపర్తి ఎమ్మెల్యే చిన్నారెడ్డి మౌనదీక్ష చేపడితే ఆయనను తెలంగాణ ద్రోహిగా ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొనడం ఎంతవరకు సమంజసమన్నారు. టీడీపీలో ఉన్నప్పుడు రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ గా, పార్టీ విశ్లేషకుల్లో ఒకరిగా, డీసీసీబీ డైరెక్టర్‌గా పని చేసిన ఆయన ప్రాజెక్టుల గురించి ఎందుకు మాట్లాడలేదన్నారు. జూరాలకు 17టీఎంసీలు కృష్ణాజలాలు రావాల్సి ఉండగా, 9 టీఎంసీలను కూడా విడుదల చేయని కర్ణాటక ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయడం లేదన్నారు. సమావేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తూర్ చంద్రకుమార్‌గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కట్టా రవికిషన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, కౌన్సిలర్ ఖాజాపాషా, నాయకులు నిరంజన్ , శ్రీనివాస్, నరహరి, విజయకుమార్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్

కోరికలు నెరవేర్చే వీరప్పయ్య



వీరప్పయ్యస్వామి

ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవాలయం

దేవరకద్ర: కొలిచినవారికి కొంగు బంగారమై ఈశ్వర వీరప్పయ్య స్వామి విరజిల్లుతున్నారు. దేవరకద్రలోని ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవాలయం భక్తులకు ఇలవేల్పులుగా మా రింది. ఆలయంలో భక్తులు ప్రతి సోమవారం అభిషేకాలు, అర్చనలు నిర్వహించడంతో స్వామి వారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఈ ఆలయాన్ని నిజాం కాలం రాజులు నిర్మించినట్టు చరిత్ర చెబుతుందని ఆలయ పూజారి నాగరాజు తెలిపారు. అప్పట్లోనే ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించారు. ఈశ్వర వీరప్పయ్యస్వామి ఉత్సవాలు ప్రతి ఏడాది ఉగాది పండుగ ముగిసిన ఐదు రోజుల తరువాత ఉత్సవాలు ప్రారంభమవుతాయి. స్వామి వారి ఉత్సవాలకు దేవరకద్ర పట్టణ ప్రజలతో పాటు, ఇతర గ్రామాలనుంచి కూడా పెద్దఎత్తున ప్రజలు స్వామి వారిని దర్శించుకునేందుకు వస్తుంటారు. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిది రోజుల పాటు అఖండ భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే అన్నదాన కార్యక్రమాలు, కోలాటాలు, భజనలు లాంటి సంస్కృతిక కార్యక్రమాలు చేపడుతారు. ఈ ఆలయానికి 89ఏళ్ల చరిత్ర ఉందని గ్రామ పెద్దలు చెబుతుంటారు. తాము కోరిన కోరికలను వీరప్పయ్యస్వామి తప్పక నెరవేరుస్తారని భక్తుల ప్రగాఢ నమ్మకం.



నాగరాజు, పూజారి

మత్తుకు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న వీసీ రాజారత్నం

మహబూబ్‌నగర్, (విద్యావిభాగం): యువత మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పాలమూరు యూనివర్సిటి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ రాజారత్నం అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో డ్రగ్స్ మహమ్మారికి వ్యతిరేకంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ సేవిస్తే దాని ఫలితాలు తీవ్రంగా ఉంటాయని వాటికి దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని దీన్ని దృష్టిలో ఉంచుకొని మసలు కోవాలన్నారు. దురలవాట్లకు పాల్పడడం వల్ల కుటుంబాలకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇది మరణానికి దారితీసే ప్రమాదం ఉందన్నారు. పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథచారి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలవైపు దృష్టి మరల్చకుండా చక్కటి అహ్లాదకర వాతావరణంలో జీవితం గడపాలన్నారు. డ్రగ్స్‌వైపు దృష్టి మరల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్వామి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ డా. హీరోజి రావు బోస్లి మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు అలవాటైతే వారి జీవితం ప్రమాదకరంగా తయారవుతుందన్నారు. దీంతో నాడి వ్యవస్థపై ప్రభావం పడి అది మరణానికి దారితీస్తుందన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ ర్యాలీ కళాశాల నుంచి ప్రారంభమై న్యూటౌన్, తెలంగాణ చౌరస్తా వరకు సాగింది. ఈ కార్యక్రమంలో పీయూ ఎన్ఎస్ఎస్ కోర్డినేటర్ అనురాధ, కళాశాల ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ విజయ్‌కుమార్, కుమారస్వామి, బి.మల్లేశం, కళాశాల డైరెక్టర్ ఇబ్రహీం విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులు ఫుల్.. పనులు నిల్

- సెల్ఫ్‌లో మూలుగుతున్న పనులు
- ఉపాధి హామీలో రూ.550 కోట్ల పనుల గుర్తింపు



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

మహబూబ్‌నగర్: ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది జిల్లాలో రూ.550 కోట్లకు సంబంధించిన పనులను గుర్తించారు. అందులో రూ.221 కోట్లు ఈ ఏడాది ఖర్చు చేయాలని నిర్ణయించారు. అయితే ఇప్పటి వరకు కేవలం రూ.70 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. పెద్దఎత్తున పనులు గుర్తించినా సెల్ఫ్‌కే పరిమితమవుతున్నాయి. దీంతో లక్షల్లో పని చేయాల్సిన కూలీలు వేలకే పరిమితమవుతున్నారు. జిల్లాలో ప్రస్తుతం తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి ు చేయించాల్సి ఉండగా ప్రస్తుతం కేవలం హరితహారం పనులు మాత్రమే చేయించడం, చాలా పనులున్నా వాటి జోలికి వెళ్లకపోవడంతో కూలీల సంఖ్య తక్కువగా ఉంటుంది. సెల్ఫ్‌లో ఎన్నో రకాల పనులు ఉన్నాయి. ఫారంపాండ్, డంపింగ్‌యార్డ్, కిచెన్, గొర్రెలషెడ్, చేపల పాండ్లు, కంపోస్ట్‌పిట్‌లు, కందకాలు, ఇంకుడుగుంతలు వంటి పనులున్నా కేవలం హరితహారం పనులే చేయిస్తున్నారు. వర్షాలు కురవకపోతే మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వినా ఉపయోగం ఉండదు.. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు ఇలానే కొనసాగితే వ్యవసాయ పనులే లేక ప్రత్యామ్నాయంగా కూలీలంతా ఉపాధి పనులవైపు మళ్లే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే ఉపాధి పనులు పెద్దసంఖ్యలో కల్పించాల్సిన అవసరం ఉంది. పైన పేర్కొన్న పనులలో దాదాపుగా హార్డ్ పనులే ఉన్నందున కూలీలు వాటిపట్ల అంతగా ఆసక్తి చూపే అవకాశం ఉండదు. ఒండ్రు తరలింపు పనులు ఉన్నా ప్రస్తుతం ఆ పనులు చేపట్టే అవకాశం ఉండదు. చెరువుల్లో కొద్దిపాటి నీళ్లు వచ్చినా ఒండ్రు తరలించేందుకు ఇబ్బందికరంగా ఉంటుంది. అదే విధంగా రైతుల పొలాల్లో ఆరుతడి పంటలు ఉన్నందున ఇప్పుడు ఒండ్రుమట్టి తరలింపునకు అవకాశం ఉండదు. అందుకే ప్రత్యమ్నాయ పనులు కల్పించాల్సిన అవసరం ఉన్నది. ఇంకుడుగుంతలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పనులపై జనం అంతగా ఆసక్తి చూపడం లేదు.

బిల్లుల చెల్లింపులలో తాత్సారం

ఉపాధిహామీ పథకంలో చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాకపోవడం వల్ల కూలీల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుంది. బీపీఎంల నిర్లక్ష్యంతో పాటు పలు సాంకేతిక కారణాల దృష్ట్యా డబ్బులున్నా చెల్లించలేని పరిస్థితి నెలకొంటుంది. ఒక గ్రూపులో ఉన్న వారు వివిధ బ్యాంకులకు సంబంధించిన అకౌంట్లు కలిగి ఉన్నారు. అందులో కొన్ని బ్యాంకులలో చెల్లింపులు అవుతుండగా మరికొన్నింటిలో చెల్లింపులు జరగకపోవడం వల్ల ఒక గ్రూపులో ఉన్న సభ్యులే డబ్బులు రాక ఇబ్బంది పడుతున్నారు. పోస్టాఫీసులలోను ఒక గ్రూపులో ఉన్న సభ్యుల్లో కొందరికి చెల్లింపులు జరుగుతుండగా మరికొందరికి చెల్లింపులు రాని పరిస్థితి నెలకొంది. కాగా జిల్లాలో ఉన్న కూలీలందరికి పోస్టాఫీసు ద్వారానే చెల్లింపులు చేయాలని వాటికే ఆధార్‌ను అనుసంధించాలని జిల్లా అధికారులు కలెక్టర్‌ను కోరారు. అయితే మరోవెపు బ్యాంక్ అకౌంట్‌లను ఆధార్‌తో అనుసంధానం చేయాలన్న ప్రయత్నం జరుగుతోంది.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- రిజెక్ట్ అయిన వారి జాబితాను వెంటనే పంపాలి
- భూసేకరణను వేగవంతం చేయాలి
- సీసీఎల్‌ఏ కమిషనర్ బీఆర్ మీన



హాజరైన జాయింట్ కలెక్టర్, డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు

కలెక్టరేట్, మహబూబ్‌నగర్: జిల్లాల వారీగా.. రైతు వారిగా చేపట్టిన ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర భూసేకరణ (సీసీఎల్ఏ) కమిషనర్ బీఆర్ మీన సూచించారు. ఆయన సీసీఎల్ఏ అసిస్టెంట్ కమిషనర్ జీడీ ప్రియదర్శినితో కలిసి శుక్రవారం హైద్రాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్‌లు, జాయింట్ కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నూతన ప్రాజెక్టులు, రిజర్వాయర్ కింద భూసేకరణ, జీవో 59, రెవెన్యూ రికార్డుల ప్యూరిఫై తహసీల్దార్, ఆర్డీఓ, జేసీ, హైకోర్టు కేసుల పెండింగ్‌లు, కల్యాణలక్ష్మి, సాదాబైనామ, మ్యూటేషన్ లు తదితర రెవెన్యూ అంశాలపై సంబంధిత కలెక్టర్‌లు, జాయింట్ కలెక్టర్‌లతో సమీక్షించారు. రెవెన్యూ రికార్డు ప్యూరిఫై ఇంటింటి కార్యక్రమాన్ని పకడ్బందీగా విజయవంతం చేయాలని ఆదేశించారు. జీవో నెం. 59లో రిజెక్ట్ అయిన దరఖాస్తుదారులకు చెల్లించిన అమౌంట్‌ను తిరిగి ఇవ్వాల్సి ఉందని అందుకు మండలం వారీగా జాబితాను పంపించాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కె.శివకుమార్ మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కింద ఉదండాపూర్ రిజర్వాయర్ కింద 4,526 ఎకరాల భూమిని సేకరించి ఫామ్-సి (నోటిఫికేషన్)ని విడుదల చేశామన్నారు. ఫామ్-డిని పట్టాదారులకు అందజేశామని తెలిపారు. ధర నిర్ణయం కోసం నెగోసేషన్ కమిటీని ఫామ్ చేస్తున్నామని తెలిపారు. 59 జీవోకు సంబంధించి త్వరలో రిజెక్ట్ దరఖాస్తుదారుల జాబితాను పంపిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌చార్జి డీఆర్ఓ కోట్ల వెంకటేశ్వర్లు, జీహెచ్ సెక్షన్ సూపరింటెండెంట్లు రాజేష్, క్రిష్ణమోహన్ , సర్వే ల్యాండ్ రికార్డు డీఐఓ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైకాలజిస్టు లక్ష్మణ్‌కు సన్మానం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ఇటీవల రాష్ట్రస్థాయి కొమరంభీం అవార్డు అందుకున్న సైకాలజిస్టు లక్ష్మణ్‌ను రిషి మెడికల్, ఐఐటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రిషి అకాడమి సలహాదారు వెంకటయ్య, తదితరులు కలిసి ఆయనను పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల తండాలో జన్మించిన లక్ష్మణ్ తెలుగు బుక్‌ఆఫ్ రికార్డు జీవన సాఫల్య అవార్డు, రాష్ట్రస్థాయి కొమరంభీం అవార్డు అందుకోవడం జిల్లాకు గర్వకారణమన్నారు. అకాడమి డైరెక్టర్ చంద్రకళ వెంకట్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి అత్యున్నత శిఖరాలకు చేరుకున్న లక్ష్మణ్ అందరికి ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. అవార్డు గ్రహిత లక్ష్మణ్ మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడానికి కారణం తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులేనని, అందుకు క్రమశిక్షణ పట్టుదలనే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో రిషి మెడికల్ అకాడమి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న రిషి మెడికల్ అకాడమి సభ్యులు

పొల్యూషన్ కంట్రోల్‌బోర్డ్ అధికారుల
సూచన మేరకు మార్పులు చేస్తాం



రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడలోని బిలాస్‌రైకా పరిశ్రమ

జడ్చర్ల : పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డు అధికారుల సూచన మేరకు ప్లాంట్‌లో మార్పులు చేసామని బిలాస్‌రైకా పరిశ్రమ యజమాని ఇంద్రకరణ్ అగర్వాల్ తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలోని రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ సమీపంలోని బిలాస్‌రైకా ఐరన్ పరిశ్రమలో రెండు నెలల క్రితం పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డు అధికారులు సందర్శించారని తెలిపారు. అధికారులు సూచించిన మేరకు క్యాప్‌షెడ్ ఏర్పాటు చేయడం, కన్వేర్ బెల్ట్‌ను మూసివేయడం, రా మెటీరియల్ షెడ్‌పై కప్పు ఏర్పాటు చేయడం, కిలెన్ ఔట్, ఇన్‌లెట్‌లు మూసివేయడంతో పాటు రోడ్డు వెంబడి 50స్ప్రింక్లర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. మార్పులు చేసిన వాటిని పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డు అధికారులు గత వారం రోజుల క్రితం పరిశ్రమలో తనిఖీలు నిర్వహించారని, తనిఖీలు చేసిన అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు. పరిశ్రమ నెలకొల్పిన పరిసర ప్రాంతంలోని 1400ఎకరాల వ్యవసాయ భూము ఉండగా, ఒక్కో ఎకరాకు సంవత్సరానికి వెయ్యి రూపాయల నష్టపరిహారం అందిస్తున్నట్లు తెలిపారు.


నిరుద్యోగులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి

జాగృతి ఆధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణ

గండీడ్: నిరుద్యోగ యువతీ యువకులకు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో స్వయం ఉపాధిపై శిక్షణ ఇవ్వనున్నట్లు జాగృతి జిల్లా మహిళ కన్వీనర్ శ్రీదేవి తెలిపారు. శుక్రవారం మహ్మదాబాద్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు నిరుద్యోగ యువతి యువకులు కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణకావాలని దరఖాస్తు చేసుకున్నట్లు ఆమె తెలిపారు. మూడు నెలల పాటు శిక్షణ ఉంటుందని అన్ని సౌకర్యాలు కల్పించి శిక్షణ పూర్తి అయ్యాక ఉపాధి చూపిస్తామని చెప్పారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో జాగృతి నాయకులు అరవింద్, హరితతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఉపాధి కంటే పట్నంపనే మేలు..

- మూడు నెలలు గడుస్తున్నా అందని కూలి
- ఏడాది గడుస్తున్నా ఫతేపూర్‌లో నడవని ఉపాధి పనులు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న ఉపాధిహామీ కూలీలు


ఉపాధిహామీ పని చేస్తున్న కూలీలు

మహబూబ్‌నగర్ రూరల్: ఉపాధి పనులు చేయడంకంటే పట్నం పోవడమే మేలంటున్నారు కూలీలు. పనులు చేసి నెలలు గడుస్తున్నా కూలీల డబ్బులు రాక పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 17గ్రామ పంచాయతీల్లో చాలా మంది కూలీలకు జాబ్‌కార్డులు ఉన్నాయి. వీరు మూడు నెలలుగా ఉపాధి హామీ పథకంలో వివిధ పనులు చేసినా ఇంత వరకు కూలీ డ బ్బులు చెల్లించలేదంటున్నారు. పనులు చేసిన రోజు కూలీ ఎంత వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని కూలీలు వాపోతున్నారు. పని చేస్తున్న ప్రదేశంలో ఎండనుంచి రక్షణ కోసం టెంట్లు, తాగడానికి నీరు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా అవి ఎక్కడ కూడా ఉపయోగిస్తున్న దాఖలాలు లేవు.

మండలంలోని ఫతేపూర్ గ్రామంలోని ఏడాది కాలంగా ఉపాధి పనులు నిలిచిపోయాయి. ఇదేమిటని గ్రామస్థులను ఆరాతీస్తే గత కొంత కాలంగా ఉపాధిహామీ డబ్బులు రావడం లేదని అందువల్ల పనులకు వెళ్లడం లేదని గ్రామస్థులు అంటున్నారు. ఈ ఉపాధిహామీ పనులు అన్ని గ్రామాల్లో నడుస్తున్నాయి. కానీ మాగ్రామంలో నడవకపోవడం దురదృష్టకరమని గ్రామస్థులు చెబుతున్నారు. ఉపాధిహామీ పనుల డబ్బులు చెల్లించాలని పలుమార్లు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా బ్యాంకు ఖాతాలు లేవని, పోస్టాఫీస్ నుంచి బ్యాంకు ఖాతాకు మార్చాలని కారణాలు చెప్పి కాలం వెళ్లదీస్తున్నారు తప్పా ఉపాధిహామీ డబ్బులు చెల్లించడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

రోజు కూలి ఎంత వస్తుందో...



కూలి ఎంత ఇస్తారో తెలియదు. రోజుకి ఎంత ఇస్తారో తెలియదు. ఎండనకా.. వాననకా పని చేస్తున్న మాకు డబ్బులు ఇవ్వడం లేదు. ప్రభుత్వం చూపిన ఈ పనులు మా కుటుంబానికి ఆసరా అవుతుందనుకుంటే ఆ డబ్బులు రాకపోతే ఇబ్బందులు పడుతున్నాం. **- వెంకట్‌రాములు, అలీపూర్**

మూడు నెలలు అయ్యింది పైసలు రాక



ఉపాధిహామీ పనులకు వస్తున్నాం. పైసలు రాక మూడు నెలలు అయ్యింది. ఇన్ని రోజులు పైసలు రాకపోతే బతికేదెట్ల. రేషన్ బియ్యం కొనడానికి పైసల్లేవు. ప్రభుత్వం పైసలిస్తే బా గుంటుంది. **- రాములు, అలీపూర్**

ప్రభుత్వ నిధులు రావడం లేదు



మూడు నెలలుగా ప్రభుత్వ నిధులు మంజూరు కాలేదు. అవి రాగానే ఇస్తాం. ఫతేపూర్ గత ఏడాది డిసెంబర్ నుంచి కూలీలకు డబ్బులు ఇవ్వలేదు. కానీ మేము కూలిల ఖాతాలో డబ్బులు జమ చేశాం. దీంతో ఆలస్యమైంది. వారికి త్వరలోనే డబ్బులు వస్తాయి. **- ఎంపీడీఓ మొగులప్ప**

హన్వాడ మండల అధికారుల నంబర్లు

తహసీల్దార్	9000101448
ఎంపీడీఓ	8008901009
ఎస్సై	9490619630
విద్యుత్ శాఖ ఏఈ	9440813462
వ్యవసాయ శాఖ ఏఓ	7288894301
ఏఈ పీఆర్	9440296836
ఎంఈఓ	9441251313
ఆయుర్వేదిక్ డాక్టర్	9440770070
ఏపీఎం	8790990669
ఏపీఓ	7095504061
ఇరిగేషన్ ఏఈ	9494268002
వాటర్‌గ్రిడ్ ఏఈ	7995660183
ఆర్‌ఎంబీ ఏఈ	9440819271
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660181

గండీడ్ మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

నలుగురు ఉపాధ్యాయులపై వేటు?

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: పూర్వపు రంగారెడ్డి జిల్లాలో నకిలీ సర్టిఫికెట్లు సమర్పించి ఉద్యోగాలు పొందిన మరో నలుగురు ఉపాధ్యాయులపై సర్వీస్ రిమూవ్ వేటు పడనున్నట్లు సమాచారం. జిల్లాల విభజన తర్వాత గండీడ్ మండలం మహబూబ్‌నగర్ జిల్లాలో చేరిన విషయం తెలిసిందే. గండీడ్ మండలానికి చెందిన పలువురు అభ్యర్థులు నకిలీ సర్టిఫికెట్లు సమర్పించి గత 1998 నుంచి 2012 వరకు నిర్వహించిన డీఎస్సీలో ఉద్యోగాలు పొందారు. వీరిపై గతంలో కొందరి ఫిర్యాదు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టారు. ఈ విచారణలో నకిలీ ధ్రువపత్రాలని తేలడంతో ఇప్పటికే గండీడ్ మండలానికి చెందిన ఆరుగురు ఉపాధ్యాయులను సర్వీస్ నుంచి రిమూవ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో నలుగురిపై నాలుగైదు రోజుల్లో వేటు పడనున్నట్లు సమాచారం. మొత్తం మీద ఈ విషయంపై మళ్లీ ఉపాధ్యాయుల్లో కలకలం మొదలైంది.

బీసీ విద్యార్థుల సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు ప్రారంభిస్తున్న జిల్లా కార్యదర్శి

హన్వాడ: మండల కేంద్రమైన హన్వాడలోని శ్రీ సాయి చైతన్య కళాశాలలో శుక్రవారం బీసీ విద్యార్థుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీసీ మేధావుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ప్రారంభించారు. బీసీ విద్యార్థులు ఇంటర్, డిగ్రీ పూర్తి అయిన ఏ కోర్సులో చేరాలి. ఏవిధమైన చదువును కొనసాగించాలి అనే అంశాలపై ఉచిత అవగాహన సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. అవసరమైనవారి కోసం ఉచిత కోచింగ్‌లు కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం మండల ఇన్‌చార్జి శ్యాంప్రసాద్, సభ్యులు రాములు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్


పోలీస్‌స్టేషన్ లో సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్

గండీడ్: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కంచన్‌పల్లి వాగు నుంచి గురువారం అర్ధరాత్రి (ఏపీ 28 డీఐ 1416) నెంబర్ గల ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. దీంతో వీఆర్ఓ యాదిలాల్ ఫిర్యాదు మేరకు ట్రాక్టర్‌ను సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

బిల్లు పెడితే యుద్ధమే

- తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి మంత్రి నర్సింహ


ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్న చేస్తున్న తెలంగాణ మాలమహానాడు సభ్యులు

మహబూబ్‌నగర్ రూరల్: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెడితే బీజేపీతో యుద్ధమే జరుగుతుందని తెలంగాణ మాల మహానాడు ప్రధాన కార్యదర్శి మంత్రి నర్సింహ హెచ్చరించారు. శుక్రవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్న చేసి నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నర్సింహ మాట్లాడుతూ దళితులు కలిసి ఉంటే ఆగ్రవర్ణల కుర్చీలు కదులుతాయన్న ఉద్దేశ్యంతోనే ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలనే ఆలోచనలు చేస్తున్నారని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాలమహానాడు సభ్యులు రాష్ట్ర నాయకులు శ్రీశైలం, చెన్నకేశవులు, శ్రీను, వాసు, బాలస్వామి, శివన్న, బాలయ్య, లక్ష్మణమూర్తి, ఆవుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుత్ ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్‌అండ్ బీ ఏఈ	9440819260
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653

లారీ, ఆటో ఢీకొని యువకుడి మృతి


మృతి చెందిన పిచ్చకుంట్ల వెంకటయ్య

గండీడ్: లారీ ఆటోను ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందిన సంఘటన మహ్మదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి కోస్గి మండలం అమిన్‌కుంట్ల గ్రామానికి చెందిన వెంకటయ్య (ఏపీ 22 వై 8228) నెంబర్ గల ఆటోలో గురువారం రాత్రి హన్వాడ మండలం పుల్పవానిపల్లి గ్రామానికి అత్తగారింటికి వచ్చి తిరిగి వెలుతుండగా మహ్మదాబాద్ మినీఫంక్షన్ హాల్ దగ్గర తాండూర్ నుంచి మహబూబ్‌నగర్ వైపు అతి వేగంగా వస్తున్న లారీ (ఏపీ 04 టీయూ 1288) నెంబర్ గల లారీ ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టింది. దీంతో వెంకటయ్యకు తీవ్రగాయాలయ్యాయి చికిత్స కోసం మహబూబ్‌నగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


లారీ ఢీకొట్టడంతో నుజ్జునుజ్జైన ఆటో

కంది విత్తనోత్పత్తి క్షేత్ర పరిశీలన



కందిపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

నాగర్‌కర్నూల్ వ్యవసాయం: నాగర్‌కర్నూల్ జిల్లాలోని యాదిరెడ్డిపల్లి, తాడూరు, నందివడ్డెమాన్, ఇప్పలపల్లి గ్రామాల్లోని కందిపంట సామూహిక క్షేత్రాలను కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. దాదాపు 50 ఎకరాలల్లోని కంది విత్తనోత్పత్తి క్షేత్రాలను పరిశీలించినట్లు జాతీయ ఆహార భద్రత పథకం కన్సల్టెంట్ డాక్టర్ ఉపకార సదాన రాష్ట్ర పప్పుదినుసుల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జగన్మోహన్‌రావు, జాయింట్ డైరెక్టర్ పొనుస్వామిలు పరిశీలించారు. రైతులకు పీఆర్జీ176 కంది రకం, రైజోబియం, ట్రైకోడర్మా, 19:19:19 రైతులకు ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ చేసి రైతులకు కంది యాజమాన్య పద్ధతులపై శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీకే ప్రోగ్రాం డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ స్పందన, రైతులు పాల్గొన్నారు.

మేలైన పద్ధతులతో అధిక దిగుబడులు

● రైతు అవగాహన శిబిరంలో రావెప్ విద్యార్థులు

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : రైతులు వ్యవసాయంలో వస్తున్న అధునాతన మార్పులకనుగుణంగా మేలైన యాజమాన్య పద్ధతులు అవలంభిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని రావెప్ విద్యార్థులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మంతటి గ్రామంలో పత్తి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పత్తి పంట సాగులో అవలంబించాల్సిన పద్ధతుల గురించి రావెప్ విద్యార్థులు భార్గవ, సోనీ, జానకి, హిమవర్ష, మమత, దివ్య, హైందవిలు రైతులకు సమగ్రంగా వివరించారు. పత్తిని సాగు చేసే సమయంలో తక్కువ కాలపరిమితి గల రకాలను ఎంచుకొని సకాలంలో విత్తుకోవాలన్నారు. బీటీ పత్తి చుట్టూ ఐదు వరుసల్లో నాన్‌బీటీ పత్తి విత్తనాలను ఖచ్చితంగా విత్తుకోవాలని సూచించారు. పత్తి విత్తిన 45 రోజుల నుంచి గులాబీరంగు ఉనికిని గుర్తించడానికి ఎకరానికి 4నుంచి 8 లింగాకర్షక బుట్టలను అమర్చి బుట్టల్లో వరుసగా మూడు రోజులు ఎనిమిది తల్లి రెక్కల పురుగులు పడడం లేదా చేనులో పదిశాతం గుడ్డిపూలు, పదిశాతం పురుగు ఆశించిన కాయలు గమనించినట్లయితే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఐదు శాతం వేపగింజల కాశయం లేదా 5మిల్లీలీటర్ల వేపనూనెను లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అవగాహన శిబిరంలో కృషి విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్ జగన్మోహన్‌రెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్త శిరీష పాల్గొన్నారు.

తెలంగాణలో ప్రజాస్వామ్య పరిరక్షణకై చలో ఢిల్లీ

● సీపీఐ జిల్లా కార్యదర్శి బాల్‌నర్సింహ



సమావేశంలో మాట్లాడుతున్న బాల్‌నర్సింహ

నాగర్‌కర్నూల్ టౌన్: ఎన్నో పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతృత్వ పాలనలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆగస్టు 21న నిర్వహించ తలపెట్టిన చలోఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.బాల్‌నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో చలోఢిల్లీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా సాధించుకున్న తెలంగాణలో ప్రజా సమస్యలు నిరసనల ద్వారా తెలుపడానికి ఉన్న దర్నా చౌక్‌ను ఎత్తివేసి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని కూని చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని దేశం, కేంద్రం దృష్టికి తీసుకెళ్ళడానికి ఈ నెల 29న ఢిల్లీ జంతర్‌మంతర్‌లో తలపెట్టిన చల్లో ఢిల్లీ నిరసన కార్యక్రమాన్నికి జిల్లాలోని సీపీఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కిషన్ జీ, జిల్లా నాయకులు వార్ల వెంకటయ్య, కేశవులుగౌడ్, కొమ్ము భరత్, వంకేశ్వరం శ్రీనివాసులు, కృష్ణాజీ, ఎర్రమశన్న, ఆంజనేయులు, శివ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల కొనుగోళ్లు

● నిరంజన్‌రెడ్డి ప్రజలను పక్కదోవ పట్టించడం మానుకోవాలి

● ఫిరాయింపులు ప్రోత్సహించి వనపర్తిని కలుషితం చేస్తున్నావ్..

● చిత్తశుద్ధితో వనపర్తి నియోజకవర్గానికి ఎన్నో సేవలు చేశా..

● రిజర్వాయర్ల నిర్మాణాల్లో కమీషన్లు దండుకుంటున్నారు

● ఏఐసీసీ కార్యదర్శి, వనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ చిన్నారెడ్డి

ఆంధ్రజ్యోతి, వనపర్తి: ప్రాజెక్టుల్లో వచ్చిన కమీషన్లతో ప్రజాప్రతినిధులను కొనుగోలు చేస్తూ వనపర్తి రాజకీయాలను కలుషితం చేస్తున్నారని ఏఐసీసీ కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవగాహన రాహిత్యంతో ప్రజలను పక్కదోవ పట్టించడం ప్రజలు చూస్తూనే ఉన్నారని నిరంజన్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. అవగాహన రాహిత్యం ఎవరికి ఉందో ప్రజలు అర్థం చేసుకుంటారని, ఒక టీఎంసీతో ఎన్ని ఎకరాలకు నీళ్లివ్వచ్చో తెలియని వారు వనపర్తి ప్రజలకు నీళ్లిచ్చామని ప్రచారం చేసుకోవడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. ఒక టీఎంసీకి 10వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చని, ఆ మేరకు అన్ని ప్రాజెక్టుల ఆయకట్టును స్థిరికరించిన విషయం తెలుసుకోవాలని హితవు పలికారు. ఒక టీఎంసీకి 6వేల ఎకరాలకే నీరందిస్తామని నిరంజన్‌రెడ్డి అనడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఆర్డీఎస్, జూరాల ప్రాజెక్టులు సీమాంధ్ర ప్రభుత్వాలతో నష్టపోయాయని, మరి తెలంగాణ ఏర్పడి మూడేళ్లు గడుస్తున్నా టీఆర్ఎస్ ప్రభుత్వం వాటి పునరాకృతి కోసం తీసుకున్న చర్యలు శూన్యంగా ఉన్నాయన్నారు. బచావత్ ట్రిబ్యునల్‌లో జూరాలకు 18, ఆర్డీఎస్‌కు 16 టీఎంసీల నీటి కేటాయింపులు చేసినప్పటికీ వాటిని వాడుకోలేని దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం పునరాకృతి, పునరుద్ధరణ దిశగా చర్యలు తీసుకుంటేనే వాటిని సద్వినియోగం చేసుకోగలుగుతామని తెలిపారు. ఎస్ఆర్ఎస్‌పీ పునరుజ్జీవం ద్వారా 90 శాతం సాగులో ఉన్న కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలకు సాగునీరిచ్చేందుకు తాపత్రయ పడుతున్న కేసీఆర్ 14శాతం సాగుభూమి ఉన్న ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు రీడిజైన్ చేయడం లేదని మండిపడ్డారు. ఉత్తర తెలంగాణపై కన్నతల్లి ప్రేమ చూపిస్తూ దక్షిణ తెలంగాణపై సవతిప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. చిన్నారెడ్డి హయాం లో ఒక్క ఎకరాకు నీళ్లు రాలేదని నిరంజన్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, జూరాల ప్రాజెక్టు కింద నియోజకవర్గంలోని వేల ఎకరాలు, రామన్‌పాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, సమాంతర కాలువ, భీమా-2, కేఎల్ఐ నీటి కేటాయింపుల పెంపు అన్నీ తన హయాంలోనే జరిగాయని, తాను ఫైల్ బిల్డప్ చేసిన తర్వాత టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కేఎల్ఐకి 40 టీఎంసీల కేటాయింపులు సాధించిందని గుర్తుచేశారు. వనపర్తి డ్రింకింగ్ వాటర్ స్కీం రెండు దశలు తానే సాధించినట్లు తెలిపారు. వివిధ పార్టీల్లో తిరిగిన నిరంజన్‌రెడ్డి ఎన్నో ప్రభుత్వ పదవులు అనుభవించారని, రంగాపూర్ దగ్గర రైస్‌మిల్ కొనుగోలు చేయడం మినహా ఆయన చేసింది శూన్యమని ఎద్దేవా చేశారు. తనకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులకు ప్రత్యేక చొరవతో రూ. 6500కోట్లు కేటాయింపజేశానని గుర్తుచేశారు. టీఆర్ఎస్ వచ్చాకే అంతా చక్కబడ్డట్లు ప్రచారం చేసుకోవడం దారుణమని చెప్పారు. సంకిరెడ్డిపల్లి అలుగు వద్ద పాత మునకకు కూడా డబ్బులు ఇప్పించుకుని 30శాతం కమీషన్లుగా కొంతమంది నాయకులు దండుకున్నారని, రెండు అకౌంట్లలో ఆ డబ్బులు జమ అయ్యాయని, ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో కూడా భారీగా అవినీతి జరుగుతోందని, అవసరమైన సమయంలో అన్ని బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. 2004లో నిరంజన్‌రెడ్డి కొల్లాపూర్ నుంచి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసి డిపాజిట్ కూడా దక్కకపోతే న్యూజిలాండ్‌కు వెళ్లి బతికొచ్చావని, అక్కడ ఏం చేసి బతికావో తెలియదా? అని తెలిపారు. నాలుక దగ్గర పెట్టుకుని మాట్లాడితే భవిష్యత్‌లో ప్రజల్లో విశ్వాసం ఉంటుందని హితవు పలికారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌ప్రసాద్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ధనలక్ష్మి, విజయక్ష్మి, కిరణ్ పాల్గొన్నారు.



పార్టీ కండువా కప్పిపార్టీలో ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్‌లో చేరిన టీఆర్ఎస్ ఎంపీటీసీలు...

వనపర్తి మండలానికి చెందిన నాగవరం, కాశీంనగర్ టీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలు శుక్రవారం ఎమ్మెల్యే చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించిన ఆయన మాట్లాడుతూ ఫిరాయింపులను ప్రోత్సహించి వనపర్తి రాజకీయాలను కలుషితం చేస్తున్నారని, అది సరైన పద్ధతి కాదన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీలు మాట్లాడుతూ గతంలో తాము కాంగ్రెస్ నుంచే గెలిచామని అయితే ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో డబ్బులకు ప్రలోభాలు పెట్టి రూ. 5లక్షలు ఇస్తామని చెప్పి తమను టీఆర్ఎస్‌లో చేర్పించుకున్నారని, అయితే కండువా కప్పిన మరుక్షణమే గాంధీచౌక్‌లో వదిలివెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏమీ తెలియని తాము డబ్బులపై ఆశపడ్డామని అందుకే పార్టీ మారామని తెలిపారు. టీఆర్ఎస్‌లో చేరిన తర్వాత సిలిండర్లు ఇప్పిస్తానని చెప్పి ఎంపీపీ శంకర్‌నాయక్ పలుమార్లు రూ. 3లక్షల వరకు తీసుకున్నారని, డబ్బులు చెల్లించిన వందమంది తనను నిలదీయడంతో ఎమ్మెల్యేను ఆశ్రయించానని తెలిపారు. టీఆర్ఎస్‌లో చేరిన తర్వాత అప్పులే మిగిలాయని, అక్కడ పనిచేసే వారు ఒక్కరూ లేరని నాగవరం ఎంపీటీసీ నారమ్మ తెలిపారు.

ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యం

● ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తెలకపల్లి: నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరందించడమే తన లక్ష్యమని, రైతు బిడ్డగా తాను లక్ష్యాన్ని సాధిస్తానని ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి అన్నా రు. శుక్రవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మండలంలోని గోళగుండంలో కోటి 50లక్షలతో నిర్మించిన సబ్‌స్టేషన్ను, తెలకపల్లిలో 15లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ లైట్లను, సీసీ రోడ్లను ప్రారంభించారు. ఇదే క్రమంలో టీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోరుకున్నది బంగారు తెలంగాణగా మార్చడం కోసమేనని ఆదిశగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి న్యాయం చేయడానికి ముఖ్యమంత్రి నిరంతరంగా కృషి చేస్తున్నారని యాదవులకు గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు చేపల పంపిణీ, బాలింతలకు కేసీఆర్ కిట్, పింఛన్‌లు వంటి సంక్షేమ పథకాలతోపాటు రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా చేశారని వివరించారు. ప్రాజెక్టులపై దృష్టి సారించి ఒక్కోటి పూర్తి చేస్తున్నారని ఆయన అన్నారు. గత సంవత్సరం తెలకపల్లి మండలంలో కేఎల్ఐ ద్వారా చెరువులు నింపడం జరిగిందని, తద్వారా రైతులకు లాభం చేకూరిందన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి ఎకరాకు 4వేల చొప్పున ఖరీఫ్, రబీ సీజన్‌లో అందించనున్నారని, తద్వారా రైతులకు లాభం చేకూరనుందన్నారు. గతంలో గ్రామాల్లో టీఆర్ఎస్‌కు కార్యకర్తలు లేని పరిస్థితి ఉండేదని కానీ ప్రస్తుతం గ్రామాలకు గ్రామాలే పార్టీలో చేరుతున్నా యని దీనికి గోళగుండం గ్రామమే ఉదా హరణ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం కళ్యాణలక్ష్మికి సంబంధించి చెక్‌లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు రఘునందన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు హన్మంతరావు, జడ్పీటీసీ నరేందర్‌రెడ్డి, సర్పంచ్ నిర్మలాలక్ష్మారెడ్డి, వామన్‌గౌడ్, విజయలక్ష్మి ప్రధాన కార్యదర్శి ఆర్. కృష్ణయ్య, సింగిల్ విండో చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు గౌస్ మైనోద్దీన్, మాజీ ఎంపీపీ పర్వతాలు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సత్యం, సర్పంచ్‌లు సాయిపల్లవి, శ్రీనివాసులు, ఎంపీటీసీ భాగ్యమ్మ, పెట్రోల్ రాములు, పర్వతాలు, సాయిరాం, విష్ణు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

'నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి'

అచ్చంపేట: ఆల్‌ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి నిర్వహించ తలపెట్టిన నిరవధిక సమ్మెలో యూనియన్‌లకు అతీతంగా జీడీఎస్‌లందరు పాల్గొనాలని వనపర్తి డివిజన్ సెకరెట్రి జీ. శంకరయ్య, రాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్ట్ వెంటనే అమలు చేయాలని జీడీఎస్‌లకు 8 గంటల పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలని, సీఏటీ ఢిల్లీ, మద్రాస్‌ల తీర్పును అనుసరించి పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. టార్గెట్ల పేరుతో మానసికంగా వేధించవద్దనే డిమాండ్లతో ఈ నిరవధిక సమ్మె చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

25లోగా విద్యార్థుల వివరాలు పంపండి

● డీఈఓ జనార్దన్ రావు

నాగర్‌కర్నూల్ టౌన్: 2017- 18 విద్యా సంవత్సరం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల్లో చేరిన విద్యార్థుల వివరాలను ఆగస్టు 25లోగా పంపించాలని డీఈఓ జనార్దన్ రావు మండల విద్యాధికారులకు, అన్ని పాఠశాలల యాజమాన్యాలకు శుక్రవారం ఒక ప్రకటనలో ఆదేశించారు.

సినిమా గ్రేడ్

వెంకటరమణ: లై
దేవి : జయ జానకి నాయక
రాఘవేంద్ర : నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస : ఫిదా

చెన్నారెడ్డిపల్లిని పంచాయతీగా గుర్తించాలి

● మంత్రిని కలిసిన గ్రామస్థులు



మంత్రికి వినతిపత్రం అందిస్తున్న గ్రామస్థులు

నవాబ్‌పేట: మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా గుర్తించాలని కోరుతూ ఆ గ్రామ సర్పంచ్ భూపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకుడు అబ్దుల్లా ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డిని హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు కావల్సిన అర్హతలను మంత్రికి వివరించారు. మంత్రిని కలిసిన వారిలో గ్రామస్థులు యాదయ్య, నర్సింహులు, జైపాల్, ఆనంద్ తదితరులున్నారు.

● ఇంటర్వ్యూ

సంఘం సభ్యులందరికీ గొర్రెల యూనిట్ల పంపిణీ

● డాక్టర్ రేవతి, పశువైద్యాధికారి



బాలానగర్ : గొర్రెల సంఘాలలోని సభ్యులందరికి దశల వారీగా గొర్రెల యూనిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని పశువైద్యాధికారి డాక్టర్ రేవతి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

మండలంలో గొర్రెల సంఘాలు ఎన్ని ఉన్నాయి.?

15 గ్రామ పంచాయతీలలో రెండు పంచాయతీలు మినహా, మిగతా పంచాయతీలలో 16 గొర్రెల సంఘాలు ఉన్నాయి.

అన్ని సంఘాలలో మొత్తం ఎంతమంది సభ్యులు ఉన్నారు.?

మొత్తం 16 సంఘాలలో సుమారు 900 లకుపైగా సభ్యులు ఉన్నారు.

సంఘంలోని సభ్యులందరికి గొర్రెలు యూనిట్లను పంపిణీ చేస్తున్నారా.?

సంఘంలోని సభ్యులందరికి పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ప్రస్తుత సంవత్సరం 450 మంది సభ్యులకే గొర్రెలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరో 450 మంది సభ్యులకు రానున్న ఆర్థిక సంవత్సరంలో పంపిణీ చేస్తారు.

ఇప్పటివరకు గ్రామాల్లో ఎన్ని యూనిట్లను పంపిణీ చేశారు.?

189 మంది సభ్యులకు గొర్రెలను పంపిణీ చేయడం జరిగింది.

గొర్రెల కొనుగోలుకు కేవలం కర్ణాటక నుంచే కొనుగోలు చేస్తున్నారా?, లేదా ఇతర రాష్ట్రాల నుంచి ప్రయత్నిస్తున్నారా.?

కర్ణాటక రాష్ట్రంతో పాటు, గొర్రెల కాపరుల అంగీకారం మేరకు రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోన్నది.

హక్కులను సాధించుకుందాం

● విద్యార్థుల సమస్యల పరిష్కారం, దేశ సంస్కృతిని కాపాడేందుకే ఏబీవీపీ
● పరిషత్ జాతీయ కార్యవర్గ సభ్యుడు యాదగిరి
● జడ్చర్లలో ఏబీవీపీ సైద్ధాంతిక శిక్షణ తరగతులు



ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న యాదగిరి

జడ్చర్ల: విద్యార్థుల సమస్యల పరిష్కారంతో పాటు, హక్కుల సాధన, దేశ సంస్కృతి కాపాడేందుకు ఏబీవీపీ నిరంతరం కృషి చేస్తుందని పరిషత్ జాతీయ కార్యవర్గ సభ్యుడు యాదగిరి అన్నారు. పట్టణంలోని రాజస్థాన్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన ఏబీవీపీ సైద్ధాంతిక శిక్షణ తరగతులలో ఆయన పాల్గొని, మాట్లాడారు. నూతనంగా సభ్యత్వం తీసుకున్న వారితో పాటు, కమిటీలలో ఎన్నుకోబడిన నూతన కార్యవర్గానికి భావితరాలకు సేవలందించే తీరు, మహనుభావులను ఆదర్శంగా తీసుకుని చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. దేశంలో కొందరు కులాల మధ్య చిచ్చుపెట్టి, విడగొట్టాలనే ప్రయత్నం చేస్తున్నారని, ఈ అంశంపై ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. సామాజిక సమస్యలపై ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ జాతీయ మాజీ అధ్యక్షుడు మురళీమనోహర్, జిల్లా సంఘటన కార్యదర్శి అనిల్, జిల్లా కోకన్వీనర్ శ్రీనాథ్, భాగ్‌కన్వీనర్ సుదర్శన్, జానకిరాములు, ప్రవీణ్‌కుమార్, తేజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నగర కమిటీ ఎన్నిక

అనంతరం ఏబీవీపీ నూతన నగర కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జానకిరాములుగౌడ్, కార్యదర్శిగా నరేశ్‌తేజ, ఉపాధ్యక్షులుగా తరుణ్, సరోజ, శ్రీకాంత్, సహ కార్యదర్శులు, విద్యార్థి శక్తి, స్టడీసర్కిల్ ఇన్ చార్జిలు, సాందీపని విభాగంతో పాటు, పలు విభాగాలను ఎన్నుకున్నారు.

విగ్రహాల తొలగింపుపై ధర్నా

● రాజీవ్‌నగర్ కాలనీలోని దేవాలయంలో విగ్రహాలు తొలగించిన రియల్టర్
● చర్యలు తీసుకోవాలంటూ కాలనీవాసులు, హిందూవాహిని సభ్యుల ధర్నా రాస్తారోకో



జడ్చర్లలో ధర్నా, రాస్తారోకో నిర్వహిస్తున్న కాలనీవాసులు, హిందూవాహిని నాయకులు

జడ్చర్ల: పట్టణంలోని రాజీవ్‌నగర్‌కాలనీలోని దేవాలయంలో కొందరు రియల్టర్లు విగ్రహాలు తొలగించారు. తమ స్థలంలో నిర్మించారని పేర్కొంటూ దేవాలయం ఆవరణలోని రెండు విగ్రహాలను తొలగించారు. దీంతో రాజీవ్‌నగర్ కాలనీవాసులు ఆందోళనకు దిగారు. విగ్రహాలు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులతో పాటు, హిందూవాహిని సభ్యులు జడ్చర్ల-కల్వకుర్తి వెళ్లే ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఘటనా స్థలానికి ఎస్సై లక్ష్మీనరసింహ చేరుకుని, జరిగిన సంఘటనపై విచారణ జరిపిస్తామని తెలపడంతో ధర్నా, రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో కాలనీవాసులతో పాటు, హిందూవాహిని నాయకులు రాజుగౌడ్, పాలాదిరాంమోహన్, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

విమోచన దినాన్ని అధికారికంగా ప్రకటించాలి

● బీజేపీ డిమాండ్

నవాబ్‌పేట: తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బాలస్వామి, కొల్లి నర్సింహ్ ఆధ్వర్యంలో శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ ఆజాంఅలీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం బాధకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలన్నారు.

నులిపురుగు నివారణ మాత్రలు విధిగా వేయాలి

● డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీధర్‌రెడ్డి



మిడ్జిల్ పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీధర్‌రెడ్డి

మిడ్జిల్: గ్రామాల్లోని ప్రతి చిన్నారికి నులిపురుగు నివారణ మాత్రలు తప్పనిసరిగా వేయాలని, మాత్రల పంపిణీలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ, తదితర విషయాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాత్రల పంపిణీ సందర్భంగా సిబ్బందికి సెలవులు ఉండవని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా విధులు నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు శశికాంత్, కృష్ణకుమార్, సిద్దార్థరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేష్, తదితరులున్నారు.

విశ్వకర్మ మండల కమిటీ ఎన్నిక

నవాబ్‌పేట: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న విశ్వకర్మలు శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ నాయకులు వడ్లశేఖర్‌చారి, పాండు, రాఘవచారి సమక్షంలో జరిగిన ఎన్నికల్లో కమిటీ మండల అధ్యక్షునిగా వెంకటాచారి, గౌరవాధ్యక్షునిగా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహాచారి, ఉపాధ్యక్షులుగా భోజయ్యచారి, సుభాష్ చారి, నారాయణచారి, నర్సింహులు, సహాయ కార్యదర్శులుగా రాఘవేందర్‌చారి, రాజశేఖర్, సత్యం, కోశాధికారిగా శేఖర్‌చారి, సలహాదారులుగా శివప్ప, దామోదరచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సర్పంచ్ కు తప్పని నీటి తిప్పలు



బైక్‌పై నీటిని తీసుకెళ్తున్న ఆంజనేయులు

నవాబ్‌పేట: మండలంలోని లింగంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలకు తాగునీటి కష్టాలు ఇప్పట్లో తప్పేలా లేవు. గ్రామంలోని బోరుబావుల్లో నీరు అడుగంటిపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. శుక్రవారం స్వయాన ఆ గ్రామ సర్పంచ్ ఆంజనేయులు బైక్‌పై మంచినీటిని బిందెలతో తీసుకెళ్లడం తాగునీటి ఎద్దడి ఎలా ఉందో అనే నిదర్శనానికి అద్దం పడుతుంది.

నేడు మాజీ ఎమ్మెల్యే ఎర్రసత్యం వర్ధంతి

జడ్చర్ల: జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రసత్యం వర్ధంతిని శనివారం పట్టణంలో నిర్వహించనున్నట్లు టీటీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పాతబజారులోని ఎర్రసత్యం మెమోరియల్ స్కూల్‌లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, అలాగే పట్టణంలోని పలు ప్రాంతాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రిపోర్టర్ మృతికి సంతాపం

మిడ్జిల్: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో మన తెలంగాణ దినపత్రికలో విలేకరిగా పనిచేస్తున్న యాదయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. యాదయ్య మృతికి సంతాపంగా మండల కేంద్రంలోని పాత్రికేయులు స్థానిక చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో పాత్రికేయులు శ్రీనివాస్, భీంరాజ్, శ్రీనివాసులు, నిస్సార్, పరంజ్యోతి, నాయకులు, ఉద్యోగులు వెంకటేష్, అశోక్, దేవయ్య, సిరాజ్, జాన్‌పాస్టర్ తదితరులున్నారు.

టీఎస్ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

జడ్చర్ల: నిజామాబాద్ జిల్లాలోని కామారెడ్డిలో టీఎస్‌జేఏసీ చైర్మన్ కోదండరామ్ అరెస్టుకు నిరసనగా శుక్రవారం జడ్చర్లలోని అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కోదండరామ్ చేపట్టిన యాత్రను అడ్డుకుని, అక్రమంగా అరెస్ట్ చేయడం రాష్ట్ర ప్రభుత్వానికే చెల్లిందని నాయకులు ఆరోపించారు. కార్యక్రమంలో హరిబాబు, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్వచ్ఛవిద్యాలయ పురస్కార్‌కు చౌటగడ్డతండా పాఠశాల ఎంపిక

జడ్చర్ల: రాష్ట్ర స్థాయి స్వచ్ఛవిద్యాలయ పురస్కార్-2016 అవార్డుకు జడ్చర్ల మండలంలోని చౌటగడ్డతండా ప్రాథమిక పాఠశాల ఎంపికయ్యింది. రాష్ట్ర స్థాయి కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో 40 పాఠశాలలను రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక చేపట్టింది. అందులో చౌటగడ్డతండా ప్రాథమిక పాఠశాలను మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి ఎంపిక చేశారు. అవార్డులను సెప్టెంబర్ 5వ తేదీలోగా అందజేసే విధంగా విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నట్లు ఆ పాఠశాల హెచ్ఎం నరేందర్ తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

రాజాపూర్: మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నందిగామ గ్రామ 9వ వార్డులో శుక్రవారం గ్రామ సర్పంచు చెన్నవెల్లి నర్సింహా 65 మీటర్ల సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామంలో గల 10వ వార్డులో కూడా రోడ్డుకు ప్రపోజల్ పంపినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ జవహర్‌బాబు, మాజీ సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచులు శ్రీనివాసులు, వార్డు సభ్యులు భూషణం, కృష్ణయ్య, స్వామి, రాజు ఉన్నారు.

బహిరంగ మలవిసర్జన చేస్తే రూ.500 జరిమానా

● బాదేపల్లి నగర పంచాయతీలో బోర్డులు ఏర్పాటు చేసిన కమిషనర్

జడ్చర్ల: బాదేపల్లి నగరపంచాయతీ పరిధిలో బహిరంగ మలవిసర్జన చేసిన వారికి రూ.500 జరిమానా విధిస్తామంటూ శుక్రవారం నగరపంచాయతీ పరిధిలో సూచికలను కమిషనర్ సునీత ఏర్పాటు చేశారు. నగరపంచాయతీలోని పలు కాలనీలు బహిరంగ మలవిసర్జన వార్డులుగా ధ్రువీకరించడం జరిగిందని, బహిరంగ మలవిసర్జన చేసిన వారికి రూ.500 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఈ శ్రీధర్ ఉన్నారు.

విద్యార్థుల రాస్తారోకో

దామరగిద్ద : పాఠశాల సమయానికి అనుకూలంగా బస్సును ఏర్పాటు చేయాలని మండలంలోని మొగుల్‌మడ్క గ్రామంలో శుక్రవారం విద్యార్థులు రాస్తారోకో చేపట్టారు. బస్సు సమయానికి రాకపోవడంతో ఉదయం, సాయంత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. రాత్రి 7.30 సమయంలో రెండు బస్సులు గ్రామానికి వచ్చి వెళ్తున్నాయని, ఒక బస్సును 8.30 సమయంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బస్సు సమయం మార్చే విషయంలో అధికారులు హామీ ఇచ్చేంత వరకు రాస్తారోకోను విరమించేది లేదన్నారు. విషయాన్ని ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన సంబంధిత అధికారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు రాస్తారోకోను విరమించారు.

బీసీ సబ్‌ప్లాన్ ను అమలు చేయాలి

మరికల్ : బీసీ రిజర్వేషన్ పెంపు సబ్‌ప్లాన్ ను అమలు చేయాలని బీసీ ఐక్యవేదిక నాయకుడు గొల్ల కృష్ణయ్య అన్నారు. స్థానికంగా శుక్రవారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. వెనుకబడిన వర్గాలను కేసీఆర్ మాటలతో మోసం చేస్తున్నారని, ఈ విషయాన్ని గ్రామగ్రామాన ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, నర్సిములు, ఆశన్న, వెంకటయ్య, తిమ్మయ్య ఉన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి : బీజేపీ

ధన్వాడ : ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో టీఆర్ఎస్ విఫలమైందని, ప్రభుత్వ వైఫల్యాలను బీజేపీ కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ్‌పాండురెడ్డి సూచించారు. మండలంలోని కిష్టాపూర్‌లో శుక్రవారం నిర్వహించిన బీజేపీ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిద్రామప్ప, ప్రభాకర్‌వర్ధన్ , చెన్నారెడ్డి, రాంచంద్రయ్య, ఉదయభాను, కంసాన్ పల్లి నారాయణ, అంజియాదవ్, ఉమేష్‌కుమార్, గోవర్ధన్ గౌడ్, మాకం సురేందర్, రాజు, రాఘవేందర్‌గౌడ్, నర్సిములు, ఉపెందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి'

ధన్వాడ : తెలంగాణలోని వివిధ దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులను నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గణేష్ కోరారు. మండలంలోని గోటూర్‌లో శుక్రవారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తిరుపతయ్య, గోపాల్, అశోక్‌కుమార్, వెంకటయ్య, గణేష్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

నారాయణపేట రూరల్ : మండల పరిధిలోని చిన్నజట్రం, జాజాపూర్ గ్రామాలను ఉపాధి ఏపీఓ సావమి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హరితహారంలో భాగంగా ఆయా గ్రామాల్లో నాటిన మొక్కల గురించి వివరాలు సేకరించారు. చిన్నజట్రంలో ఎఫ్ఎ అందుబాటులో ఉండక పోవడంతో ఏపీఓ అసహనం వ్యక్తం చేశారు. ఏపీఓ వెంట టీఎ గోపాల్ ఉన్నారు.

పేట ఎస్సైగా మధుసూదన్ గౌడ్

నారాయణపేట టౌన్ : పేట ఎస్సై-1గా జడ్చర్ల పీఎస్ నుంచి వచ్చిన మధుసూదన్ గౌడ్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. పేట ఎస్సై-2గా యాదగిరి విధులు నిర్వర్తించనున్నారు.

'చైనా వస్తువులను నిరోధించాలి'

నారాయణపేట టౌన్ : చైనా వస్తువులు కొనొద్దని పట్టణంలోని చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం పలువురు స్థానికాంగా విడుదల చేశారు. ప్రతిఒక్కరు చైనా వస్తువులను బహిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సి.లక్ష్మీకాంత్ , రవి, బాల్‌రాజ్, అరవింద్, క్రాంతి, నవీన్ , అఖిల్, శ్రీనివాస్ ఉన్నారు.

'దేశం కోసం కలిసి పోరాడాలి'

నారాయణపేట టౌన్ : దేశం కోసం అందరం కలిసిమెలిసి పోరాడాలని ఎన్ ఎస్‌యూఐ అధ్యక్షుడు ఫయాజ్ ఆహ్మద్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మజర్ ఫారుఖీ మాజరై దేశం గురించి వివరించారు.

బోరు మోటారు ప్రారంభం

మరికల్ : మండలంలోని ఎలిగండ్ల గ్రామ ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో వేసిన బోరును శుక్రవారం పేట మార్కెట్ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆనంద్, బుచ్చప్ప, చెన్ రాయుడు, ప్రభాకర్‌రెడ్డి, వెంకటయ్య, చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.

ధన్వాడకు రూ.1.80 కోట్ల గోదాం మంజూరు

నారాయణపేట టౌన్ : ధన్వాడ మండల కేంద్రానికి రూ.1.80 కోట్లు ధాన్యాన్ని నిల్వ చేసే గోదాం కోసం మంజూరు చేసినట్లు పేట మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి టెండర్లు సైతం పూర్తి అయ్యాయన్నారు.

షెటర్లు ధ్వంసం చేసిన దొంగలు దొరికారు..

నారాయణపేట : ఈ మధ్య కాలంలో పట్టణంలోని కర్లి సూపర్ మార్కెట్‌తో పాటు కరాచీ బేకరీలో రెండు షెటర్లను ధ్వంసం చేసి చోరీకి పాల్పడిన ముగ్గురు దొంగలు హైదరాబాద్ రాజేందర్‌నగర్ పోలీసులకు పట్టుబడినట్లు తెలిసింది. ఓ చోరీ కేసులో పట్టబడిన ఈ ముగ్గురిని రాజేందర్‌నగర్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా పేటలో కూడా చోరికి పాల్పడినట్లు గుర్తించారు. దాంతో ఆ ముగ్గురి దొంగలను శుక్రవారం పేటకు తీసుకు వచ్చి విచారించిన అనంతరం పోలీసులు వారిని తిరిగి చర్లపల్లి జైలుకు తరలించినట్లు తెలిసింది.

నిర్లక్ష్యం అల్లుకుంది..

అధికారుల నిర్లక్ష్యం అంతాఇంతా కాదు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడేంత.. పట్టణంలోని ప్రధాన రహదారితో పాటు పలు వార్డుల్లోని ట్రాన్ స్ఫార్మర్ల చుట్టూ తీగలు అల్లుకున్నా పట్టించుకునే వారు లేరాయే.. అసలే వర్షాకాలం కావడంతో అటువైపుగా వెళ్లే జనం భయాందోళన చెందుతున్నారు.. ఇప్పటికైనా ట్రాన్ స్కో అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

● నారాయణపేట టౌన్



శాంతినగర్‌లోని ట్రాన్ స్ఫార్మర్ పరిస్థితి ఇది..



సివిల్ లైన్ ప్రధాన రహదారి వద్ద..



2వ వార్డులోని గాంధీనగర్‌లో..

'కులవృత్తుల వారికి రూ.3వేల పింఛన్ ఇవ్వాలి'

నారాయణపేట టౌన్ : కులవృత్తుల వారికి ప్రభుత్వం రూ.3వేల పింఛన్ ఇవ్వాలని కుమ్మరి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాశీనాథ్ డిమాండ్ చేశారు. స్థానిక మార్కెండేయ దేవాలయంలో శుక్రవారం ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, రజక, మంగలి తదితర వృత్తుల వారు నేడు తీవ్ర అవస్థల్లో ఉన్నారని, నమ్ముకున్న వృత్తి కడుపునిండా అన్నం పెట్టడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులవృత్తులను ఆదుకొని అధునాతన యంత్రాలను అందించాలన్నారు. అనంతరం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దత్తు, ప్రధాన కార్యదర్శిగా తిరుపతి, కోశాధికారిగా మల్లికార్జున్ , ఉపాధ్యక్షుడిగా రాంచందర్, సహ కార్యదర్శిగా ఆశన్న, గౌరవ అధ్యక్షుడిగా వెంకటయ్యతో పాటు పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఎస్ఎల్‌డీసీలో గ్రంథాలయ దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న రజితసింహారెడ్డి

నారాయణపేట టౌన్ : స్థానిక ఎస్ఎల్‌డీసీలో శుక్రవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.రజిత సింహారెడ్డి మాట్లాడుతూ ఎస్ఆర్ రంఘనాథన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఆయన గ్రంథాలయ పితామహుడిగా పేరొందారన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌చారి, రంగారెడ్డి, విజయలక్ష్మి, డా.ఉమాదేవి, రాఘవేంద్రకుమార్, దత్తురావు, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లోకపల్లి లక్ష్మమ్మకు ప్రత్యేక పూజలు

నారాయణపేట రూరల్ : మండలంలోని ఎక్లాస్‌పూర్ శివారులో గల లోకపల్లి లక్ష్మమ్మ ఆలయంలో శ్రావణ మూడో శుక్రవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈనెల 18న నిర్వహించనున్న జాతరోత్సవాల్లో భాగంగా ఆలయంలో అభిషేకం, కుంకుమార్చన, సర్వదర్శనం, అన్నదానం ఉంటాయని ఆలయ కమిటీ చైర్మన్ హరినారాయణ భట్టడ్ తెలిపారు. కార్యక్రమంలో తిప్పమ్మ, అశోక్, ఊశప్ప, శేఖర్‌గౌడ్, నారాయణగౌడ్, మధు, పి.నర్సిములు, హన్మంతు ఉన్నారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

'అక్రమ దుకాణాలను తొలగించాలి'



తహసీల్దార్‌తో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ కృష్ణాదిత్య

మరికల్ : స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ముందున్న ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలను, ఇళ్లను తొలగించాలని సబ్‌కలెక్టర్ కృష్ణాదిత్య అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్1లోని ప్రభుత్వ భూమిలో పంచాయతీ, తహసీల్దార్ కార్యాలయాలు నిర్మించారని, ఈ భూమిలో అక్రమంగా ఉన్న దుకాణాలు, ఇళ్లను, డబ్బాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ చంద్రశేఖర్‌ను ఆదేశించారు.

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	గౌతమ్‌నంద
మహేశ్వరి	నక్షత్రం
బాబా 70 ఎంఎం	గ్రీన్ కార్డ్
బాబా 35 ఎంఎం	ఇదేం దెయ్యం

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	40	బెండకాయ	40
క్యాప్సికమ్	50	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	60	చిక్కుడు	40
పాలకూర	30	బీర్నీస్	60
క్యాబేజీ	40	క్యారెట్	80
వంకాయ	50	చౌళకాయ	30

'పేట'లో పసిడి ధరలు..

పది గ్రాముల బంగారం	రూ.29,600
కిలో వెండి	రూ.39,500

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా..
మాకు ఉప్పందించండి..

నారాయణపేట టౌన్	94408 35607
నారాయణపేట రూరల్	94408 73284
ధన్వాడ	77025 07787
మరికల్	90526 54483
దామరగిద్ద	90001 84665
కోయిలకొండ	94415 43689
కోయిలకొండ రూరల్	76739 77690

ఆంధ్రజ్యోతి
దేవరకద్ర
6
మహబూబ్‌నగర్, శనివారం 12 ఆగస్టు 2017

భూత్పూర్ ఎస్సైగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

భూత్పూర్: భూత్పూర్ ఎస్సైగా శ్రీనివాస్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. అడ్డాకుల పోలీస్‌స్టేషనX లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌ను గత రెండు రోజుల క్రితం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన బదిలీల్లో భూత్పూర్‌కు కేటాయించారు.

సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

• విద్యార్థులతో ప్రార్థన చేయించిన ఎంఈఓ



గూడూర్ గ్రామంలో ప్రార్థన చేయిస్తున్న ఎంఈఓ

చిన్నచింతకుంట: విద్యార్థులు తరగతి ప్రారంభం అయ్యే సమయానికి రాకుంటే ఉపాధ్యాయులు దండించడం పరిపాటి. కానీ ఉపాధ్యాయులే సమయపాలన పాటించకుంటే ఏ శిక్ష విధించాలి. మండలంలోని గూడూర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం సమయానికి పంతుళ్లు రాకపోవడంతో పాఠశాల పర్యవేక్షణకు వచ్చిన ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రార్థన సమయానికి ఒక్క ఉపాధ్యాయుడు కూడా హాజరుకానందున తానే స్వయంగా విద్యార్థులతో ప్రార్థన చేయించారు. సమయానికి రాని ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



దేవరకద్రలో సామూహిక వ్రతాలు చేస్తున్న మహిళలు

ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

దేవరకద్ర/ భూత్పూర్: శ్రావణ శుక్రవారం కావడంతో ఆలయాల్లో మహిళలు సామూహిక వ్రతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

కన్నుల పండువగా కురుమూర్తిస్వామి కళ్యాణం

చిన్నచింతకుంట: మండలంలోని కురుమూర్తి వెంకటేశ్వరస్వామి క్షేత్రంలో శ్రావణ మాసం సందర్భంగా స్వామి వారికి కళ్యాణోత్సవాన్ని నిరాసిపల్లి గ్రామానికి చెందిన భరతX కుమార్‌రెడ్డి, జయశ్రీ దంపతులు నిర్వహించారు.

'ఎస్సీ వర్గీకరణకు బీజేపీ మద్దతు'

చిన్నచింతకుంట: ఎస్సీ వర్గీకరణ కోసం బీజేపీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని, ఎస్సీలపై మోదీకి గౌరవం ఉన్నందునే రాష్ట్రపతిగా కోవింద్‌ను ఎంపిక చేశారని బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు నంబిరాజు తెలిపారు. శుక్రవారం మండల ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీల సంక్షేమాన్ని కోరుతూ వారి అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో నిధులు కేటాయిస్తుందని మిగితా పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని ఆరోపించారు.

ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

భూత్పూర్: మండల కేంద్రంలోని సంజీవరాయుని దేవాలయంలో శుక్రవారం వెంకటేశ్వరస్వామి విగ్రహప్రతిష్ఠాపన, ఉమామహేశ్వర స్వామి, గణపతి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు.

సార్.. మమ్మల్ని ఆదుకోండి

• కలెక్టర్‌ను కలిసిన యువతులు

మూసాపేట: మండలంలోని జానంపేట గ్రామపంచాయతీ పరిధిలోని అచ్చాయపల్లి గ్రామానికి చెందిన వారే లక్ష్మి (22), పల్లి చెన్నమ్మ(25), సల్మాబేగం (19) అనే మరగుజ్జు యువతులు శుక్రవారం అధికారిక కార్యక్రమ నిమిత్తం గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రోస్‌కు కలిసారు. యువతులు కలెక్టర్ దగ్గరకు వెళ్లి తమ గోడును వెల్లబోసుకున్నారు. వయస్సు మీద పడుతున్నా శారీరకంగా తమ ఎదుగుదల లేదని వివాహం కూడా చేసుకోలేక పోతున్నామని తమను ఆదుకోవాలని కలెక్టర్ వద్ద మొర పెట్టుకున్నారు.

నాలుగు తాండాల్లో
గ్రామపంచాయతీ ఒక్కటే..

• ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మూడు తండాలకు దక్కని అవకాశం
• జనాభా లేకపోవడమే కారణం

అడ్డాకుల: తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో ఉమ్మడి అడ్డాకుల మండలంలోని గిరిజన ప్రాంతాల ప్రజలు సంబరపడ్డారు. అయితే ఆచరణలోకి వచ్చే సరికి వారి ఆశలు అడియాశలు కానున్నాయి.

ఉమ్మడి అడ్డాకుల మండలంలో నాలుగు తండాలున్నాయి. మండలంలోని తిమ్మాయిపల్లి తండా, కాటవరం తండా, మూసాపేట మండలంలో స్ఫూర్తితండా, చక్రాపూర్ తండాలు ఉన్నాయి. తిమ్మాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 1, కాటవరం పరిధిలో 1, మూసాపేట మండలం చక్రాపూర్ పరిధిలో రెండు తాండాలున్నాయి. అయితే ప్రభుత్వం ప్రకటనతో నాలుగు తండాలు ప్రత్యేక గ్రామపంచాయతీలుగా అవతరిస్తాయని ప్రజలు ఆశించారు. ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం 500ల జనాభాకు పైబడిన తండాలనే ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాల్సి ఉంది. దీంతో ఉమ్మడి మండలంలో ఉన్న నాలుగు తండాల్లో కేవలం ఒక్క తిమ్మాయపల్లి తండా మాత్రమే గ్రామ పంచాయతీగా ఏర్పడే అవకాశం ఉంది. మిగిలిన తండాల్లో 500ల జనాభా లేక పోవడం గమనార్హం. స్ఫూర్తి తండాకు చెందిన గిరిజనులు గత సోమవారం తమ తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని దరఖాస్తు చేశారు. దీంతో పంచాయతీరాజ్‌శాఖ అధికారులు శుక్రవారం గ్రామానికి వెళ్లి విచారించారు. తండాలో జనాభా 400 దాటలేదని తేల్చారు. కనకాపూర్, కాటవరం తండాల జనాభా సైతం 350 లోపే ఉంది. మూడుతండాలు ప్రత్యేక గ్రామపంచాయతీగా అవతరించే అవకాశాలు లేవు. దీన్ని దృష్టిలో ఉంచుకొని గిరిజనులు జనాభా సంఖ్యా నిబంధనలు సడలించి ప్రతి తండాను గ్రామపంచాయతీగా మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.



తండాలో వివరాలు సేకరిస్తున్న అధికారులు

సరైన జనాభా ఉంటేనే సాధ్యమవుతుంది

ప్రభుత్వ నిబంధనల మేరకు 500ల జనాభా ఉంటేనే ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడానికి అవకాశముంటుంది. ప్రస్తుతానికి దరఖాస్తు చేసుకున్న తండాల విషయమై పరిశీలిస్తున్నాం. మిగితా ఆవాస ప్రాంతాల విషయమై ఎలాంటి ఉత్తర్వులు జారీ కాలేదు.

- ప్రభాకర్, ఈఓఆర్‌డీ

భక్తి శ్రద్ధల మధ్య బొడ్రాయి ప్రతిష్ఠాపన

• పాల్గొన్న ఎమ్మెల్యే ఆల

అడ్డాకుల: మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో శుక్రవారం భక్తి శ్రద్దలతో గ్రామస్థులు బొడ్రాయిని పునఃప్రతిష్ఠించారు. గత రెండు రోజులుగా ప్రత్యేకపూజలు, హోమం నిర్వహించిన అనంతరం శుక్రవారం వేద మంత్రోచ్ఛరణల మధ్య బొడ్రాయిని ప్రతిష్ఠించారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జీ డోకూర్ పవనX కుమర్‌రెడ్డి బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల నాయకులు మహమూద్, శ్రీకాంతX , భీమన్నయాదవ్, తిరుపతి, దేవేందర్, సర్పంచX హన్మంతునాయక్ ఉన్నారు.



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆల

గొర్రెల పంపిణీలో పాలమూరు ప్రథమం

• జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ దుర్గయ్య

భూత్పూర్: జిల్లాలో గొర్రెల యూనిట్ల పంపిణీలో పాలమూరు మొదటి స్థానంలో ఉందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ గంధం దుర్గయ్య అన్నారు. జిల్లాకు 27075 యూనిట్లు మంజూరు కాగా, 3400ల యూనిట్లను ప్రస్తుతం కొనుగోలు చేశామన్నారు. శుక్రవారం మండలంలోని పాతమొల్గర, కర్వెన గ్రామాల్లో ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెల యూనిట్లను పరిశీలించారు. భూత్పూర్, జడ్చర్ల మండలాల్లో పంపిణీ చేయడంకోసం ఇప్పటి వరకు 400లకు పైగా యూనిట్లను కొనుగోలు చేశారు. ఈ గొర్రెలకు మేత కోసం స్టైలోహెమిట అనే గడ్డి రకం విత్తనాలు 75 శాతం సబ్సిడీపై గొర్రెల కాపరులకు అందిస్తున్నామని అన్నారు. గొర్రెలు ఎలా ఉన్నాయి. వాటి పరిస్థితులు ఎలా ఉన్నాయన్న విషయాన్ని తెలుసుకునేందుకు జిల్లాలో అక్కడక్కడ పర్యటిస్తున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ గంధం దుర్గయ్య అన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి రాంప్రసాద్ ఉన్నారు.

కష్టంతో కాదు ఇష్టంతో చదవండి

• ఎంపీపీ సుకన్య

భూత్పూర్: విద్యార్థులు విద్యలో రాణించాలంటే కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని ఎంపీపీ సుకన్య సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, స్వచ్ఛభారతX , హరితహారం ఈ విషయాలపై తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా మిజిల్స్, రుబెల్లా, నులిపురుగుల నివారణ మందులను తప్పనిసరి వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హన్మంతు, హెచX ఎం చంద్రశేఖర్, హెచX ఎంసీ కమిటీ చైర్మెనX యాదయ్య, ఉపాధ్యాయులు వెంకట్‌నారాయణ, టీఆర్‌పీ విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుకన్య

మినీ ఇంటర్వ్యూ

ప్రజల సహకారంతో
మెరుగైన పోలీసింగ్

• ఎస్సై రాగిమధుసూదన్



అడ్డాకుల: అడ్డాకుల మండలంలో ప్రజల సహకారం తీసుకొని మెరుగైన పోలీసింగ్ అందిస్తామని నూతన ఎస్సై రాగి మధుసుధనX అన్నారు. ఇంతకు ముందు అడ్డాకుల మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను కొనసాగిస్తామని తమ శాఖ దత్తత తీసుకున్న కాటవరం పాఠశాలను ఇంకా అభివృద్ది పథంలోనడుపుతానమని ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ఏం చర్యలు తీసుకుంటారు?

గతంలో నేను పెబ్బేర్ ఎస్సైగా పని చేశా. రోడ్డు ప్రమాదాలు అందుకు సంబందించిన అంశాల్లో అవగాహన ఉంది. జాతీయ రహదారి వెంట ఎల్అండ్‌టీ వారి భాగస్వామ్యంతో నివారణ కార్యక్రమాలు చేపడుతాం. దీంతో పాటు అనునిత్యం జాతీయ రహదారిపై నిబందనకు విరుద్దంగా వ్యవహరించే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటాం. ఆటోలు, ద్విచక్ర వాహనాలు, ఇతరవాహన చోదకులకు రోడ్డు ప్రమాదాలపై చైతన్యం చేసే కార్యక్రమాలు చేపడుతాం.

మీ శాఖ దత్తత తీసుకున్న పాఠశాల పరిస్థితి ఏమిటి?

కాటవరం ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకొని ఇంతకు ముందు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ చాలా అభివృద్ది చేశాడు. తమ పోలీస్ శాఖ జామాజిక స్పృహ అనే విధంగా పాఠశాలను ఇంకా అభివృద్ది చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా తిర్చిదిద్దుతా. ఇందు కోసం గ్రామస్థులు, దాతల సహకారం తీసుకొని కాటవరం పాఠశాలను అత్యున్నతంగా తీర్చిదిద్దుతాం.

అక్రమ ఇసుక రవాణ మాటేమిటి?

అడ్డాకుల మండలంలో ఇంతకు ముందే అక్రమ ఇసుక రవాణ పూర్తిగా అరికట్టారు. అధికారులు మారరనే విధంగా ఎవ్వరన్న వ్యవహరిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాం. నిబంధనలకు విరుద్దంగా ఇసుక తరలింపులనే మాటే వినిపించకుండా చర్యలు తీసుకుంటాం.


సినిమా గైడ్



రాఘవేంద్ర : నక్షత్రం

కూరగాయల ధరలు

రూపాయల్లో..



పచ్చిమిర్చి	80	కాకరకాయ	40
టమాట	60	చౌవులకాయ	30
వంకాయ	60	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	20
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

నర్వ ఎస్సైగా శివకుమార్



నర్వ: నర్వ ఎస్సైగా శివకుమార్ శుక్రవారం ఠాణాలో బాధ్యతలను చేపట్టారు. ఈయన మహబూబ్‌నగర్ రూరల్‌లో పనిచేసి బదిలీపై నర్వకు వచ్చినట్లు తెలిపారు. వాహనదారులు నిబంధనలు పాటించాలని, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడి ఎస్సై మధుసూదన్ అడ్డాకులకు బదిలీపై వెళ్లారు.

మక్తల్
వెంకటరమణ: డీజే దువ్వాడ జగన్నాథమ్
రాఘవేంద్ర : దంగల్
మద్దూర్
సత్యనారాయణ : పిదా
కోస్గి
శ్రీలక్ష్మి : జయజానకి నాయక

మండలంలో కూలీల కొరత

- వ్యవసాయ పనులకు కూలీలు దొరకక అన్నదాతల అవస్థలు
- కుటుంబ సమేతంగా పొలాలకు వెళ్తున్న రైతులు



నర్వలో కూలీ పనులకు వెళ్తున్న కుటుంబ సభ్యులు



రాంపూర్ పరిసర పొలాల్లో కూలీ పనుల్లో మహిళలు

నర్వ: మండలంలో కూలీల కొరత ఏర్పడింది. ప్రస్తుత ఖరీఫ్ వ్యవసాయ పనుల్లో మహిళా కూలీలు బిజీబిజీగా కానవస్తున్నారు. వర్షాధార పంటలైన కంది, ఆముదం, పత్తి పొలాల్లో కలుపుతీత పనులకు గాను రైతులకు కూలీల అవసరమేర్పడింది. గ్రామాల్లోని వ్యవసాయ పొలాల్లో ఎటుచూసినా మహిళా కూలీలు కనబడ్తున్నారు. కొందరు రైతులు కూలీలు దొరకక కుటుంబ సమేతంగా పిల్లాపాపలతో కలిసి తమతమ పొలాల్లో పనులు చేసుకుంటు కనవడుతుండగా, మరోవైపు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు, గోతులు తీసే పనులకు కూలీల కొరత ఏర్పడింది. దీంతో ఆయా గ్రామ రైతులు వ్యవసాయ పనుల అనంతరం హరితహారం పనుల్లో గోతులు తీసేందుకు వెళ్తున్నారు.

• ఇంటర్వ్యూ

మసాయిపల్లిని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతా

• సర్పంచ్ చంద్రప్రకాశ్ గౌడ్



కోస్గి రూరల్: మండలంలోని మసాయిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిదడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ చంద్రప్రకాశ్ గౌడ్ శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

సర్పంచ్‌గా ఎన్నికైన నాలుగేళ్లలో ఎలాంటి అభివృద్ధి పనులు చేశారు.?
మా గ్రామంతో పాటు, అనుబంధ గ్రామమైన నాగసాన్ పల్లిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేది నేను వచ్చిన తర్వాత గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాను. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయించాం.

ఇప్పటివరకు ఎన్ని లక్షల నిధులను ఖర్చు చేశారు.?
గ్రామానికి కేవలం రూ.9లక్షల నిధులు మాత్రమే వచ్చాయి, మొత్తం రూ.25లక్షల వరకు నిధులను ఖర్చు చేశాం. మిగిలిన నిధులను ఎమ్మెల్యే నిధుల నుంచి తీసుకొచ్చాం.

గ్రామానికి డంపింగ్ యార్డు మంజూరైంది కదా., వాటి పనులు పూర్తయ్యాయా.?
గ్రామానికి రెండు డంపింగ్ యార్డులు అవసరం కాగా, కేవలం నాగసాన్ పల్లికి ఒక్కటి మంజూరైంది. పనులను త్వరలోనే ప్రారంభిస్తాం.

గ్రామంలో ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం లేదని ఆరోపణలు ఉన్నాయి.?
గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. అందుకోసం గ్రామంలో ఇళ్ల నిర్మాణాలకు పంచాయతీ నుంచి అనుమతులు ఇవ్వడం లేదు. కొందరు ప్రభుత్వ స్థలంలో ఇళ్లను కడుతుంటే అడ్డుకున్నందుకు అసత్య ఆరోపణలు చేస్తున్నారు.

గ్రామాన్ని ఆదర్శ గ్రామం కింద ఎంపిక చేశారు కదా, పనులు ఎలా జరుగుతున్నాయి?
మా గ్రామంలో 270 మంది కుటుంబాలు ఉన్నాయి. ప్రతి ఇంటికి ఇంకుడుగుంతలను, మరుగుదొడ్లను నిర్మిస్తాం. ఇప్పటివరకు చాలావరకు ఇంకుడు గుంతల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మరుగుదొడ్లు 18 వరకు పూర్తయ్యాయి. వందశాతం పూర్తిచేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిదుతాం.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

ఊట్కూర్: మండలంలోని నిలుగుర్తి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంపీటీసీ సభ్యుడు కృష్ణార్జున్ రెడ్డి విద్యార్థులకు ఏకరూప దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయిలోకి చేరేలా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ కమిటీ చైర్మన్లు రాములు, మహబూబ్‌పాషా, హెచ్ఎం లక్ష్మారెడ్డి, గ్రామస్థులు గిరిజప్ప, అమ్మకోళ్ళ కృష్ణయ్య, ఎం.నారాయణ, విశ్వనాథ్, వెంకటప్ప, రాజు, భీమప్ప, నర్సప్ప, శంక్రప్ప, కుర్మప్ప, ఉపాధ్యాయులు సుదర్శన్, వనితా జ్యోతి, సునితాబాయి, సలాం, లియాఖత్, ప్రవీణ్, నాగేంద్రమ్మ, రాధ తదితరులు ఉన్నారు.

కున్సిలో (కృష్ణ): మండలంలోని కున్సి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 200మంది విద్యార్థులకు శుక్రవారం ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ ఎం రామలింగప్ప, సర్పంచ్ గజ్జెలక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ సోమశేఖరగౌడ్, రాజు, రసూల్, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఊట్కూర్: మండల కేంద్రంలోని సీపీఎస్ పాఠశాలలో శుక్రవారం రాష్ట్రీయ బాల స్వస్థ్యయ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంఈవో వెంకటయ్య పర్యవేక్షణలో ఆర్‌బీఎస్‌కే డాక్టర్ మొనేష్ విద్యార్థులను పరీక్షించి, అవసరమున్న వారికి మాత్రలు అందించి, ఆరోగ్య సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్ఎం శివవకుమార్, ఉపాధ్యాయులు, ఏఎన్ ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

రుబెల్లా వ్యాక్సిన్ల పంపిణీ

కృష్ణ: మండలంలోని చేగుంట గ్రామ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు శుక్రవారం వైద్య సిబ్బంది రుబెల్లా వ్యాక్సిన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విద్యావతి, సర్పంచ్ సూగూరమ్మపాటిల్, మాజీ ఎంపీటీసీ ప్రభయ్యస్వామి, ఉపాధ్యాయులు, విద్యా వలంటీర్లు పాల్గొన్నారు.

నర్వలో: స్థానిక పీహెచ్ సీలో రుబెల్లాపై డాక్టర్ సిద్దప్ప అవగాహన కల్పించారు. వ్యాధి నివారణపై కోర్ కమిటీని వేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ, తహసీల్దార్ జయసుధ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర భూసర్వే

కోస్గి రూరల్: కోస్గి మండలంలోని ఈజీపూర్ గ్రామంలో రెవెన్యూ అధికారులు శుక్రవారం ఇంటింటి సమగ్ర భూసర్వే చేపట్టారు. ఇందులో భాగంగా రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి భూవివరాలను అడిగి తెలుసుకొని, రికార్డులలో నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ అశోక్, వీఆర్ఓ వెంకటయ్య, వీఆర్ఏలు, గ్రామస్తులు ఉన్నారు.

చిన్నపొర్ల(ఊట్కూర్): భూముల రికార్డులను సరి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు గ్రామాల్లో రెవెన్యూ సభలు నిర్వహించిన అనంతరం ఇంటింట సర్వే చేపట్టారు. ఎనిమిదవ రోజు చిన్నపొర్ల గ్రామంలో వీఆర్ఏలు కౌసర్‌పాషా, వెంకట్రాములు, ఎడవెల్లిలో శివరాజు, నారాయణ, నర్సిములు, కొల్లూర్‌లో రేణుక, శివరాజులతో పాటు, ఇతర గ్రామాల్లో సర్వే నిర్వహించారు.

పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన

ఊట్కూర్: ఈసీసీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని 6,9 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎర్లీ చైల్డ్‌వుడ్ ఎడ్యుకేషన్ నిర్వహించారు. విద్యార్థులకు పూర్వ ప్రాథమిక విద్యాబోధనను తల్లుల సమక్షంలో చేసి చూపించారు. ప్లేకార్డుల ద్వారా అక్షరాలు గుర్తించడం, ఆటపాటల ద్వారా నేర్పడం, బొమ్మల ద్వారా నేర్పడం చూపించారు. అనంతరం గతనెల కంటే ఈనెలలో చదువుపై పిల్లలు సాధించిన అభివృద్ధిని తెలపడంతో పాటు, ప్రగతి కార్డును అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సునిత, జ్యోతి, గీత, ఆయాలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లోని ఆరవ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల తల్లులకు అవగాహన కల్పిస్తున్న టీచర్లు

నేడు జల్దోత్సవం

మద్దూర్: మండలంలోని దోరేపల్లి శివారులో వెలసిన గండి హనుమాన్ ఆంజనేయస్వామి, మద్దూర్‌లోని తిరుమలస్వామి జల్దోత్సవాలను శనివారం నిర్వహించనున్నట్లు ఆయా ఆలయాల ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

ఊట్కూర్: జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శుక్రవారం మండల కేంద్రంలోని 6,9తో పాటు, ఇతర కేంద్రాల్లో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. పిల్లలందరికి మాత్రలు వేసి తల్లిదండ్రులకు నివారణ జాగ్రతలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు జ్యోతి, సునితా, గీత ఆయాలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

హన్మన్ పల్లిలో గొర్రెల సంఘం ఎన్నిక

కోస్గి రూరల్: మండలంలోని హన్మన్ పల్లి గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘాన్ని శుక్రవారం పశువైద్యురాలు విజయలక్ష్మి, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు ఓ ప్రకటనలో తెలిపారు. అధ్యక్షునిగా హన్మంతు, కార్యదర్శిగా వెంకటయ్య, ఉపాధ్యక్షునిగా పెద్ద అంజిలయ్య, కార్యవర్గ సభ్యులుగా ఐదుగురిని ఎన్నుకున్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

కోస్గి రూరల్: కోస్గి పట్టణంలో పేకాటలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి పోలీసులు దాడి చేసి అరెస్టు చేసినా వాటి జోరు మాత్రం ఆగడం లేదు. తాజాగా శుక్రవారం మండలంలోని సంపల్లి గ్రామ శివారు అయిదుకుంట్ల చెరువు వద్ద పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేశారు. వారితో పాటు, నాలుగు బైకులు, రూ.8900 నగదును సీజ్ చేసినట్లు ఎస్సై జే.కృష్ణయ్య తెలిపారు.

'సీపీఎస్‌ను రద్దు చేయాలి'

కృష్ణ: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం టీయూపీఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ యతీరాజ్‌కు వినతిని అందించి, పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో టీయూపీఎస్ మండల అధ్యక్షుడు రామలింగప్ప, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మొక్కలు నాటిన విద్యార్థులు

మాగనూర్: హరితహారంలో భాగంగా స్థానిక మార్కండేయ విద్యాలయంలో శుక్రవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు మొక్కలను నాటారు. హెచ్ ఎం వరప్రసాద్‌రెడ్డి, కరస్పాండెంట్ డి.నర్సిములు, మేనేజ్‌మెంట్ అధ్యక్షుడు ప్రహ్లాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ

మద్దూర్: బాల్య వివాహాలపై మండలంలోని రెనివట్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల ఎదురయ్యే అనర్థాలను ఉపాధ్యాయులు ర్యాలీలో వివరించారు. కార్యక్రమంలో హెచ్ ఎం త్రిగుణాకరశాస్త్రి, పాఠశాల చైర్మన్ రవిపాల్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది, భూమిక స్వచ్ఛంద సంస్థ సభ్యులు అంజన్ నాయక్, అనంతయ్య, యశ్వంత్, రాజేష్, శ్రీనివాస్ గౌడ్, పద్మ, నాగమ్మ తదితరులున్నారు.



రెనివట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

భోజన ఏజెన్సీ మహిళల రాస్తారోకో

- స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చిన ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్

కోస్గి రూరల్: పాఠశాలల్లో పనిచేస్తున్న తమను తొలగించి మధ్యాహ్న భోజన ఏజెన్సీని ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడాన్ని నిరసిస్తూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు శుక్రవారం కోస్గి పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోకు సీఐటీయూ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్ మద్దతు తెలిపి, మాట్లాడారు. ప్రభుత్వం భోజన ఏజెన్సీని పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, భోజన ఏజెన్సీ మహిళలకు రూ.10వేల వేతనంతో పాటు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బోస్ చంద్రయ్య, బ్యాగరి రాములు, ఏజెన్సీ మహిళలు వెంకమ్మ, అనసూయ, చంద్రకళ, చిట్టెమ్మ, సాబీనా, గోవిందమ్మ, లక్ష్మమ్మ తదితరులున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదవులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పాలమూరు ప్రాజెక్ట్‌ల కోసం
పోరాటం ఆగదు

- నిరాహార దీక్ష విరమించిన ఎమ్మెల్యే జిల్లెల చిన్నారెడ్డి



నిమ్మరసం తీసుకొని నిరాహార దీక్షను విరమిస్తున్న చిన్నారెడ్డి

వనపర్తిటౌన్: ఉమ్మడి పాలమూరు సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పునరుజ్జీవం చేసేవరకు మా పోరాటం ఆగదని ఎమ్మెల్యే చిన్నారెడ్డి అన్నారు. ఒకరోజు నిరాహార దీక్షను శుక్రవారం విరమించిన ఆయన మాట్లాడుతూ నీటి కేటాయింపు ప్రాజెక్టులైన ఆర్‌డీఎస్ జూరాలలో లక్షా, 40వేల క్యూసెక్కుల నీరు నిలువ ఉండటం లేదన్నారు. ప్రాజెక్టుల పునరుజ్జీవంలో కేటాయించిన నీరు లభిస్తోందన్నారు. కృష్ణానది మొదట తాకేది జూరాల ప్రాజెక్టు అని, ప్రాజెక్టులకు నీరు పారుతుందని అన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు రూ.2వేల కోట్లు కేటాయించినట్లే మా ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మా పోరాటాన్ని ప్రతిపక్షాలతో కలిసి కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఖమ్మర్‌మియ్య, నాయకులు తిరుపతయ్య, రాగివేణు, డి. కిరణ్‌కుమార్, బుచ్చన్న, శివ సేనారెడ్డి, ధనుక్ష్మి, సహదేవ్ యాదవ్, ఉమ్మల రాములు, వెంకటస్వామి, చంద్రమౌళి, ఎస్. శ్యాం తదితరులు పాల్గొన్నారు.

వరుణుడి కరుణ కోసం యువకుడి సాహసం

- 160 మీటర్ల ఎత్తు నుంచి 3 కిలోమీటర్ల కిందికి పొర్లుదండాల ప్రదక్షిణలు
- శివాలయంలో శివుడికి జలాభిషేకం

జడ్చర్ల : వర్షాలు కురవాలని ఓ యువకుడు సాహసం చేశాడు. 160మీటర్ల ఎత్తులో ఉన్న పెద్ద గుట్టపై నుంచి సుమారు 3కిలోమీటర్ల దూరం వరకు పొర్లుదండాలు చేసి శివుడికి జలాభిషేకం చేసిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా బాదేపల్లి నగరపంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది. బాదేపల్లి పాతబజారుకు చెందిన రవితేజ ఈ సాహసం చేశాడు. వర్షాకాలంలో వానల్లేకపోవడం, నీటిఎద్దడి తీవ్రంగా ఉండడంతోపాటు పైర్లు ఎండిపోయే పరిస్థితి ఏర్పడడంతో వరుణుడు కరుణించి వర్షాలు కురిపించాలని కోరుతూ పొర్లుదండాల ప్రదక్షిణలు చేశాడు.

పాతబజారులోని పెద్దగుట్ట(శ్రీరంగనాయకస్వామిగుట్ట)లోని శ్రీరంగనాయకస్వామికి పూజలుచేసి స్వామి వారి గర్భగుడినుంచే పొర్లుదండాలను ప్రారంభించాడు. పాతబజారులోని పురాతన దేవాలయమైన శివాలయం వరకు పొర్లుదండాల ప్రదక్షిణలు చేసి, శివుడికి జలాభిషేకం చేశారు. దారిపొడవునా, పాతబజారుకు చెందిన యువకులు తోడ్పాటు అందించారు. ఈ సందర్భంగా రవితేజ విలేకరులతో మాట్లాడుతూ వరుణదేవుడు వానలు కురిపించాలని కోరుతూ పొర్లుదండాల ప్రదక్షిణ కార్యక్రమాన్ని చేపట్టాన న్నారు. ప్రస్తుతం వర్షాలు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఆ పరిస్థితి నుంచి విముక్తి కల్పించాలని, వానలు కురిపించాలంటూ శివుడికి జలాభిషేకం చేపట్టినట్లు వివరించారు.

పాము కాటుతో బాలుడి మృతి



ప్రవీణ్ కుమార్ మృతదేహం

మరికల్: పాము కాటుతో ఏడేళ్ల బాలుడు మృతిచెందిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా మరికల్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. కర్నూల్ జిల్లా ఎమ్మిగనూర్‌కు చెందిన అశోక్, యువరాణిల కుమారుడు ప్రవీణ్‌కుమార్(7). మక్తల్ మండలం భూత్పూర్ గ్రామానికి వీరు వలసవచ్చి వ్యవసాయ పొలాన్ని సాగు చేస్తున్నారు. శుక్రవారం పనుల్లో నిమగ్నం కాగా బాలుడికి పాము కాటు వేయడంతో నాటు వైద్యం కోసం గుడిగండ్లకు వెళ్లారు. అక్కడి నాటు వైద్యుడు జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లాలని సలహా ఇవ్వడంతో జిల్లా ఆసుపత్రికి బాలుడిని తరలిస్తుండగా పరిస్థితి విషమించడంతో మరికల్ ప్రభుత్వ ఆసుపత్రికి తలరించే సమయంలోనే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాలుడి మృతదేహాన్ని స్వగ్రామానికి కుటుంబీకులు తరలించారు.

మారకపోతే మారుస్తాం

- ప్రిన్సిపాల్‌పై మంత్రి జూపల్లి ఆగ్రహం

అచ్చంపేట: 3 నెలల్లో తిరిగి వస్తాను అప్పటివరకు పరిస్థితి మారకపోతే పాఠశాల ప్రిన్సిపాల్‌ను మార్చాల్సి వస్తుందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మైనార్టీ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే గువ్వలబాలరాజుతో కలిసి మంత్రి సందర్శించి ఆవరణలో మొక్కలు నాటారు. మైనార్టీ గురుకులాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులను మాట్లాడాల్సిందిగా మంత్రి కోరడంతో విద్యార్థులు బాగానే మాట్లాడినా ఉపాధ్యాయులు తడబడడంతో మంత్రి ఒకింత ఆగ్రహానికి గురయ్యారు. ఉపాధ్యాయులు మాట్లాడలేనిపరిస్థితిలో ఉంటే విద్యార్థులకు ఏం చెబుతారని ప్రశ్నించారు. 3నెలల్లో వచ్చేసరికి పరిస్థితి మారాలని సూచించారు. మైనార్టీ గురుకులాల్లో అందిస్తున్న మెనూ తదితర అంశాలను విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన బూట్లు, బట్టలను మంత్రి అందజేశారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ తులసీరాం, వైస్ చైర్మన్ రాజు, ఎంపీపీ పర్వతాలు, టీఆర్‌ఎస్ నాయకులు మనోహర్, సర్పంచ్ నర్సింహగౌడ్, నీడ్స్‌బాబా, అమినొద్దిన్ పాల్గొన్నారు. అనంతరం మైనార్టీ గురుకులాల్లో దిన, వారపత్రికల కోసం మంత్రి రూ. 5వేలను ప్రిన్సిపాల్ గఫార్‌కు అందజేశారు.

పాలమూరు-రంగారెడ్డి అవినీతిపై
సీఎం సమాధానం చెప్పాలి

- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్దన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నాగం జనార్దన్ రెడ్డి

నాగర్‌కర్నూల్ టౌన్: పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ నిర్మాణ పనుల అవినీతిపై ముఖ్యమత్రి కేసీఆర్ సమాధానం చెప్పాలని బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు నాగం జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాలులో బీజేపీ నాగర్‌కర్నూల్ మండల అధ్యక్షుడు మన్నెపురెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల, పట్టణ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పాలమూరు-రంగారెడ్డి నిర్మాణ పనుల్లో రూ.2500కోట్ల అవినీతి జరిగిందని, పూర్తి ఆధారాలతో తాను సీఎం కేసీఆర్‌కు లేఖ రాస్తే స్పందనే లేదన్నారు. ప్రాజెక్ట్ పనుల్లో జరిగిన అవినీతిపై సీఎం సమాధానం చెప్పి తన పారదర్శక పాలన పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ చేశారు. బీజేపీ మద్దతుతోనే తెలంగాణ ఏర్పడిందని, యూపీఏ ప్రభుత్వంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీజేపీ పార్లమెంటరీ పార్టీ నాయకురాలు సుస్మాస్వరాజ్ పోరాడి తెలంగాణ బిల్లు సాధించడానికి కృషి చేశారని పేర్కొన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ళవుతున్నా గ్రామాల అభివృద్ధికి ఏమి చేసిందో చెప్పాలన్నారు. సీసీ రోడ్లు వేశామని గొప్పలు చెబుతున్నా అవి కేంద్ర ప్రభుత్వ ఉపాధిహామీ పథకం నిధులేని పేర్కొన్నారు. వ్యవసాయ ఉపకరణాల కింద రైతులకు ట్రాకర్లు ఇవ్వమని కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులిస్తే వాటిని తామే ఇచ్చినట్లు టీఆర్‌ఎస్ చెప్పుకుంటోందన్నారు. రైతులను విడమరిచి టీఆర్‌ఎస్ కార్యకర్తలకు ట్రాకర్లు ఇచ్చారని, అవి ఇప్పుడు టీఆర్‌ఎస్ సభలకు వారి కార్యకర్తలను, ప్రజలను తరలించడానికి ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం శశిధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అర్థం రవి, ఉపాధ్యక్షుడు నెల్లికొండకాశన్న, నగరపంచాయతీ వైస్‌చైర్మన్ జె.రాంచంద్రరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ వెంకట్‌రాములు, జిల్లా నాయకులు బాలగౌడ్, లక్ష్మ య్య, యాదయ్య, పట్టణ అధ్యక్షడు లక్ష్మీనారాయణ, మండల, పట్టణ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయ నాయకులు
వ్యంగ్య భాష మానుకోవాలి

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు బక్కని



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బక్కని నర్సింహులు

మహబూబ్‌నగర్ టౌన్: రాజకీయనాయకులు, ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తుల భాషపై నియంత్రణ కోల్పోతూ వ్యంగ్యంగా మాట్లాడం మంచి సంస్కృతి కాదని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బక్కని నర్సింహులు అన్నారు. శుక్రవారం టీడీపీ మహబూబ్‌నగర్‌జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సన్యాసులని, ఆంధ్ర నాయకులు ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబును ఉరి తీయాలని, కాల్చేయాలని పేర్కొనడం ఎంత వ రకు సమంజసమన్నారు. రాజకీయ నాయకులు మొ దట భాష మార్చుకొని సేవచేస్తూ ప్రజల్లో పేరు ప్ర ఖ్యాతులు తెచ్చుకోవాలన్నారు. తెలంగాణ వచ్చిన త ర్వాత కూడ ఆంధ్రనాయకులు అని దూషించడం కే సీఆర్‌కు తగదన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత తమ పార్టీ నేత రావులచంద్రశేఖర్‌రె డ్డి నీటిపారుదల ప్రాజెక్టులకు వెయ్యికోట్లు కేటాయించాలని లేఖరాస్తే పక్కన బెట్టి టీఆర్‌ఎస్ నాయకులు మంత్రి స్థాయి వారు విమర్శలు చేయడం ఎంతవర కు సబబన్నారు. సమావేశంలో టీడీపీ మహబూబ్ నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్‌పీ వెంకటేష్, పార్టీ ప్రచార కార్యదర్శి మాలాద్రిరెడ్డి, పట్టణాధ్యక్షుడు షౌకత్ అలీ, మాజీ ఎంపీపీ లక్ష్మయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

పెంట్లవెల్లి: మంచాలకట్ట గ్రామంలో శుక్రవారం మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి 70 మంది విద్యార్థులకు టై, బ్యాడ్జీ, బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన విషయాలను శ్రద్ధతో చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచX ఉశేనX, ఉపాధ్యాయులు రాజేష్, గ్రామస్థులు నాగరాజు, శివ, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర: గౌతంనంద
సత్యసాయి : ఫిదా

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్ : 9000101488
వ్యవసాయాధికారి: 7288894354
ఎంపీడీఓ: 8008377455
ట్రాన్X స్కో ఏఈ: 9440813494
పంచాయతీ కమిషనర్ 9951524815
సీఐ: 9440795725
ఎస్ఐ: 9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	:	5000
కందులు	:	5050
వరి(1010రకం)	:	1450
మొక్కజొన్న	:	1410

'అధికారుల నిర్లక్ష్యంతో మూలుగుతున్న నిధులు'

పెద్దకొత్తపల్లి:మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో 14వ ఆర్థిక సంఘం నిధులు అధికారుల నిర్లక్ష్యంతో మూలుగుతున్నాయని సర్పంచX ల సంఘం తాలుకా అధ్యక్షుడు వి.సత్యం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో రూ.3,82,97,875లు 14వ ఆర్థిక సంఘ నిధులున్నాయన్నారు. 60 శాతం వాటర్ సప్లయ్ పనులు, 40 శాతం ఇతర పనులకు వినియోగించుకోవాల్సి ఉందని అయితే అధికారుల నిర్లక్ష్యం మూలంగా అభివృద్ధిపనులు కుంటుపడ్డాయన్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని 14వ ఆర్థిక సంఘ నిధులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.

టీడీపీ నాయకులపై రౌడీషీట్ ఓపెనX చేయడం తగదు

● **టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యం**

పెద్దకొత్తపల్లి:తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై రౌడీషీట్ ఓపెనX చేయడం తగదని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వి.సత్యం అన్నారు. శుక్రవారం ఆయన పెద్దకొత్తపల్లిలో విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీ కొల్లాపూర్ మండల అధ్యక్షుడు శివానందం, కుడికిళ్ల సంకె నరసింహలపై పోలీస్‌లు రౌడీషీట్‌లు ఓపెనX చేశారన్నారు. అధికార పార్టీ నాయకులు పోలీసులపై ఒత్తిడి తెచ్చి రౌడీ షీట్‌లు నమోదు చేయించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అధికారపార్టీ నాయకులు, అగ్రకులాలవారు చట్ట వ్యతిరేక పనులకు పాల్పడినా వారిపై ఎలాంటి కేసులుండవని ఆరోపించారు. ఇతర పార్టీల నాయకులపైనే రౌడీషీట్ కేసులను నమోదుచేస్తున్నారన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే అధికార పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు కురుమూర్తి, నాయకులు భరతX కుమార్‌గౌడ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తుల పంపిణీ

పెంట్లవెల్లి:జటప్రోల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య ఏకరూప దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మంచి భోజనం, ఉచితంగా దుస్తులు కూడా ప్రభుత్వం ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, శ్రీలక్ష్మి, శిరీష, విజయలక్ష్మి పాల్గొన్నారు.

'నకిలీ విత్తనాలు అమ్మిన డీలర్‌పై కేసు పెట్టాలి'

కొల్లాపూర్ రూరల్: నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టిన డీలర్‌పై కేసు నమోదు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో కొల్లాపూర్ తహసీల్దార్ సరస్వతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొలచింతలపల్లిలో రైతు కౌలు పొలంలో ఓ ప్రైవేట్ కంపెనీకి చెందిన కందులను వేయగా20 రోజులు దాటినా మొలకెత్తలేదన్నారు. అలాగే మండల వ్యాప్తంగా రైతులు సుమారు 150ఎకరాల్లో నష్టపోయారన్నారు. అధికారులు చర్యలు తీసుకోని బాధిత రైతుకు న్యాయం చేయాలని లేకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘ మండల కార్యదర్శి బాలపీరు, గిరిజన సంఘం మండల కార్యదర్శి అశోక్, ఎస్ఎఫ్ఐ నాయకులు భాస్కర్, తారసింగ్, రైతులు కృష్ణయ్య, రాజు, రాములు, నాగశేషి తదితరులు ఉన్నారు.

బీజేవైఎం మండల కార్యవర్గం ఏర్పాటు

పెద్దకొత్తపల్లి: మండల బీజేవైఎం నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం అసెంబ్లీ కన్వీనర్ రమేష్‌రాథోడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేవైఎం మండల అధ్యక్షుడిగా వెంకటస్వామి, ఉపాధ్యాక్షుడిగా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సురేష్, కార్యదర్శిగా బాలకృష్ణలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జాలల శివుడు,శ్రీనివాస్‌యాదవ్, నాయకులు రాజు, సిద్ధార్థ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం

కొల్లాపూర్: నగరపంచాయతీ పరిధిలోని గ్రామాలతోపాటు కొల్లాపూర్ పట్టణంలో వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యాని పూర్తి చేసినట్లు కమిషనర్ రామలింగం వెల్లడించారు. శుక్రవారం నగరపంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కమిషనర్ రామలింగం, తాలుకా ప్రత్యేక అధికారి కృష్ణయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మనX ఎండి.ఎక్బాల్‌లు విలేకర్లతో మాట్లాడారు. స్వచ్ఛభారతX లో భాగంగా ప్రతిఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం తప్పనిసరన్నారు. కొల్లాపూర్ నగరపంచాయితీ పరిధిలో 1500మరుగుదొడ్ల నిర్మాణం జరిగాయని వారు వెల్లడించారు. సమావేశంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు రహీంపాష, అన్వర్, రెడ్డి సత్యం, జామే మసీద్ కమిటీ అధ్యక్షుడు బందె నవాజ్ తదితరులు ఉన్నారు.

సైడ్ కాల్వల పనుల ప్రారంభం

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని 7,5 వార్డుల్లో సర్పంచX కోట్ల సురేందర్ శుక్రవారం సైడ్ కాల్వల పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లెనాగరాజు, ఉప సర్పంచX భాస్కర్, వార్డు సభ్యులు బీమ్లానాయక్, ఎర్ర శ్రీను, రాములు, గ్రామస్థులు మహ్మద్ పాల్గొన్నారు.

కట్టె దిగనంటున్న కరెంట్

● **కర్రలే విద్యుతX స్తంభాలు** ● **చేతికందేంత ఎత్తులో విద్యుతX తీగలు**
● **పట్టించుకోని అధికారులు** ● **ఆందోళనలో రైతులు**

కోడేరు: మండలంలో విద్యుతX వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ముఖ్యంగా స్తంభాల్లేకపోవడంతో కట్టెల సాయంతోనే కరెంట్ తీగలను లాక్కున్నారు. దీంతో ఎప్పుడే ఉపద్రవం ముంచుకొస్తుందోనని రైతులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పంట పొలాల్లో అక్కడక్కడా విరిగిన స్తంభాలు మనిషి కంటే తక్కువ ఎత్తులో వేలాడుతున్న కరెంట్ తీగలతో సతమతమవుతున్నారు. వీటివల్ల వ్యవసాయ పనుల కోసం వెళ్లే రైతులు, కూలీలు ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది. కిందికి ఒరిగిన విద్యుతX తీగలను సరి చేయాలని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి నా లాభం లేకుండా పోతోందని పలువురు రైతులంటున్నారు. గతంలో విద్యుతX స్తంభాలకు డీడీలు కట్టినా ఇప్పటివరకు స్తంభాలు ఇవ్వక పోవడంతో కర్రలే స్తంభాలుగా ఉపయోగించుకుంటూ కాలం గడుపుతు న్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు షాక్ వచ్చి ప్రాణాలు గాలిలో కలసిపోతాయని రైతులు భయాందోళన చెందుతున్నారు. కోడేరుతోపాటు నాగులపల్లి, ముత్తిరెడ్డి పల్లి తదితర గ్రామాల్లో పదుల సంఖ్యలో రైతుల పంట పొలాల్లో నేలకు వాలిన విద్యుతX తీగలు దర్శనం ఇస్తున్నాయి. ప్రమాదం అని తెలిసినా కుటుంబ పోషణ కోసం తప్పని పరిస్థితుల్లో ప్రాణాలను అరచేతిలో ఉంచుకొని పంటలను సాగు చేసుకుంటున్నామని పేర్కొంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి విద్యుతX తీగలను సరిచేసే విధంగా చూడాలని ఆయా గ్రామాల రైతులు, ప్రజలు కోరుతున్నారు.



కోడేరు సమీపంలో కర్రపై నుంచి లాగిన విద్యుతX తీగ

ప్రాణాలు పోతే కానీ స్పందించరా



పొలాల్లో కిందికి వాలిన విద్యుతX తీగలను సరి చేయాలని అధికారులను కోరినా చేయడంలేదు. ప్రాణభయంతో పంటలను సాగు చేసుకుంటున్నాం.

- చిన్న మల్లయ్య

స్తంభాలివ్వాలి



మూడు నెలల క్రితం స్తంభాల కోసం అని డీడీలు కట్టాం. అధికారులు అప్పుడిప్పుడంటూ కాలం వెల్లదీస్తున్నారు. అధికారులు స్పందించి స్తంభాలు ఇవ్వాలి.

- దానయ్య

చర్యలు తీసుకుంటాం



గ్రామాల్లో రైతుల పొలాల్లో నేలకు వాలిన స్తంభాలను సరిచేసేవిధంగా చర్యలు తీసుకుంటాం. రైతులు నేరుగా మా దృష్టికి తెస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం.

- చెంతX తేజ, విద్యుతX ఏఈ

దొడ్డు బియ్యంతో అన్నం పెడుతున్నారు

● **ఎస్ఎఫ్ఐ నాయకుడు శేఖర్**

నార్లాపూర్ (కొల్లాపూర్ రూరల్): నార్లాపూర్, ఎల్లూరు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో సన్న బియ్యానికి బదులు దొడ్డు బియ్యంతో చేసిన భోజనం పెడుతున్నారని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు డి.శేఖర్ ఆరోపించారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నార్లాపూర్, ఎల్లూరు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి అక్కడి నెలకొన్న సమస్యలను విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ నార్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పీఈటీ లేక విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారన్నారు. అలాగే హిందీ, లెక్కల సబ్జెక్టులకు టీచర్లు లేక విద్యార్థులు చదువులో వెనకబడిపోతున్నారని పేర్కొన్నారు. వెంటనే రెండు సబెక్టులకు విద్యా వలంటీర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎల్లూరు ప్రభుత్వ పాఠశాలలో తాగునీటి వసతి లేక భోజన సమయంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం కల్పించాలన్నారు. నార్లాపూర్, ఎల్లూరు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు దొడ్డు బియ్యంతో భోజనం వడ్డిస్తున్నారన్నారు. ప్రభుత్వం మాత్రం విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం పెడుతున్నామని ప్రకటిస్తోందని పేర్కొన్నారు. వెంటనే సన్నబియ్యంతో విద్యార్థులకు భోజనం వడ్డించకపోతే ఆందోళనలు తప్పవనిప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ తదితరులు ఉన్నారు.

ఎస్పీఎం కార్మికుల వంటావార్పు

● **రెగ్యులరైజ్ చేయాలంటూ నిరసన**



వంటా వార్పు చేస్తున్న ఎస్పీఎం కార్మికులు

కొల్లాపూర్ రూరల్: తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ కొల్లాపూర్ విద్యుతX సబ్‌స్టేషనX లో పనిచేస్తున్న ఎస్పీఎం కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారానికి 13వ రోజుకుచేరింది. ఈ సందర్భంగా ఎస్పీఎం కార్మికులు శుక్రవారం సబ్‌స్టేషనX ఆవరణలో వంటావార్పు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తమను రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటన విడుదల చేసే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్పీఎం కార్మికులు స్వామి, రామకృష్ణ, బాలరాజ్, శివకుమార్, కురుమయ్య, మహేష్, వాజిద్‌బాష, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులను వాడాలి: పాలెం శాస్త్రవేత్త

పెద్దకొత్తపల్లి: రైతులు పైర్లకు రసాయనాలను తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని పాలెం శాస్త్రవేత్త రామాంజనేయులు సూచించారు. శుక్రవారం చెన్నరామ్‌పల్లిలో మొక్కజొన్న, ఆముదం, కంది పైర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరికి బదులు ఆరితడి పంటలను సాగు చేసుకోవాలన్నారు. ఎకరాకు సరిపడే నీటితో మూడెకరాల ఆముదం పంటను సాగు చేసుకోవచ్చన్నారు. మొక్కజొన్న, ఆముదం పంటలల్లో అంతర పంటగా కందిని సాగు చేసుకోవచ్చన్నారు. ఆరుతడి పైర్లకు ఎకరాకు 20కిలోల యూరియ, పొటాష్ కలిపి వేసుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. ఆయన వెంట ఏవో మధుశేఖర్ ఉన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

హెల్మెట్‌లే కుంటే చర్యలు

● **ఎస్ఐ సైదయ్య**



పెంట్లవెల్లి: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం అని పెంట్లవెల్లి ఎస్ఐ సైదయ్య శుక్రవారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

ప్రజల సహకారంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం అవుతోంది. ప్రజలకు చేరువయ్యే విధంగా ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. బాధితులు న్యాయం కోసం నేరుగా పోలీస్‌స్టేషనX కు వచ్చి ఫిర్యాదు చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నాం.

గుట్కా విక్రయాలపై చర్యలు తీసుకుంటున్నారా..?

గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నాం. మండలంలోని అన్ని గ్రామాల కిరాణషాపుల్లో సోదా చేస్తున్నాం. ఎవరైనా గుట్కాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తున్నాం.

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులకు అప్పుడప్పుడు అవగాహన కార్యక్రమాలు చేస్తున్నాం. ద్విచక్రవాహన దారులు హెల్మెట్ పెట్టుకునే విధంగా ఆటోలు, జీపుల్లో పరిమితికిమించి ఎక్కించుకోకుండా అవగాహన కల్పిస్తున్నాం.

చోరీల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

స్టేషనX పరిధిలోని గ్రామాల్లో చోరీల నివారణ కోసం ప్రతి రోజు రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. దొంగతనాలపై ఆయా గ్రామాల్లో తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి గ్రామానికి పోలీస్ అధికారిని నియమించాం.

గల్లీ రోడ్లన్నీ సీసీలే

- పట్టణంలోని అంతర్గత రోడ్లకు మోక్షం
- హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీలవాసులు



పీర్లబావి వీధిలో వేసిన సిమెంట్ రోడ్డు



ఇటీవల బ్రాహ్మణవాడి వీధిలో వేసిన సీసీరోడ్డు

పాలమూరు : పట్టణంలోని కాలనీ రోడ్లన్నీ సీసీలుగా మారాయి. స్థానిక ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక చొరవతో సీసీ, బీటీ రోడ్లకు భూమి పూజచేయడం.. పనులు చకచకా పూర్తి అవుతున్నాయి. ప్రస్తుతం పట్టణంలోని పీర్లబావి, మోటార్ లైనX , బ్రాహ్మణవాడి, ఓల్డ్ ఆస్పటల్, రైల్వేగేట్, టీడీగుట్ట, ఝూన్సీనగర్, కోయిల్‌కొండ ఎక్స్‌రోడ్‌లోని పలు వీధులన్నీ సుందరంగా మారాయి. ప్రతి రోజు ఏదో ఒక వార్డులోని వీధిలో సీసీరోడ్డుకు ఎమ్మెల్యే, చైర్‌పర్సనX , కౌన్సిలర్‌తో కలిసి భూమి పూజ చేస్తున్నారు. పట్టణంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్న ఇలాంటి సమయంలో ఎమ్మెల్యేకు సమస్యలు చెప్పనివాళ్లే పాపాత్ములని కాలనీవాసులు చర్చించుకుంటున్నారంటే పరిస్థితి ఎంత మెరుగైందో అర్థం చేసుకోవచ్చు. రోడ్డు నిర్మాణాలకు ముందు వార్డుల్లోని వీధులన్నీ గుంతలమయంగా ఉన్నాయి. వాహనాలు కాదుకదా నడచివెళ్లాంటే ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వర్షం వస్తే పరిస్థితి మరీ దారుణంగా ఉండేది. సమస్య పరిష్కారానికి ప లుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు చెప్పినా వారు స్పందించే వారు కాదు. ఇది నిన్నటి మాట... నేడు అధికశాతం రోడ్లన్నీ సిమెంట్ రోడ్లుగా మారాయి. స్థానిక ఎమ్మెల్యే చొరవతోనే తమ కాలనీల్లో రోడ్ల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

● ఇంత జల్ది రోడ్డు చేస్తరనుకోలె



ప్రతిదినం వీరన్నపేట నుంచి బండ్లగేరికి వచ్చి పనిచేసుకుని వెళ్లిపోత. మనుషులం నడవనీకనే కష్టంగ ఉండే. ఎప్పుడు బాగు చేస్తరని మస్తు సార్లు చెప్పినం. ఈ మధ్యన మంత్రి సార్ (కేటీఆర్)వచ్చిన కొద్దిరోజుల్లోనే రోడ్డు పడింది. సంతోషంగా ఉంది.

- భద్రప్ప, బండ్లగేరి

గల్లీల రోడ్లను సూడబుద్ధికాకుండె



గల్లీల రోడ్లన్నీ గుంతలమయంగా ఉండేవి. సూడబుద్దికాకుండె. 22, 23వ వార్డుల్లోని ప్రతి గల్లీలో సిమెంట్ రోడ్డు వేయటంతో ప్రస్తుతం బాగున్నాయి. వెండిపోచమ్మ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.10లక్షలు కేటాయించటం సంతోషకరం. ఓల్డ్‌ఆస్పట్‌ల్ దగ్గర బీటీ రోడ్డు ముద్దుగ వేసింండ్రు.

- ఎల్లప్ప, దేవాలయ కమిటీ అధ్యక్షుడు

పనులు తొందరగా అవుతున్నాయి



మా వీధిలోని రోడ్లు ఏమి బాగలేకుండె. సిమెంట్ రోడ్లు వేయటంతో ఇప్పుడు బాగున్నవి. రైల్వేగేట్ రోడ్డు బాగా వేసింండ్రు. మా కాలనీలో పనులకు ఈ పొద్దు పూజ చేస్తున్నరు... కొద్ది రోజుల్లోనే పనులు పూర్తి అయ్యేలా ఉంది. టీడీగుట్టల, పానX చౌరస్తల రోడ్డు పనులు మంచిగా ఉన్నాయి.

- ఎ.సత్యనారాయణ, కాలనీవాసి



29వ వార్డులో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులు



మహబూబ్‌నగర్

తిరుమల	ఫిదా
బాలాజీ	గౌతమ్ నంద
వెంకటాద్రి	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర గోల్డ్	నిన్నుకోరి..
శ్రీనివాస	వాసూకి
మహేశ్వరి	అర్ధరాత్రి హత్యలు
శ్రీకృష్ణ	ముబారకX

కూరగాయల ధరలు



టమాట	50	క్యాప్సికమ్	50
వంకాయ	30	దొండకాయ	24
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	60	బిర్నీస్	46
బెండ	30	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	30	ఆలుగడ్డ	16
క్యాబేజి	20	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	14

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	04

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

విద్యుతX అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆపరేషన్ డీఈ మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్‌ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్‌ఈ మహబూబ్‌నగర్	- 9440813414

19న కవి సమ్మేళనం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ప్రముఖ కవి కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్ జయంతిలను పురస్కరించుకొని ఈ నెల 19న కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలంగాణ జాగృతి సాంస్కృతిక విభాగ కన్వీనర్ ఎనX .రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కవి సమ్మేళనంలో తెలంగాణ, ఊరు, బాల్యం, జీవనవిధానం, వృత్తులు, భాష, సంస్కృతికళలు, ప్రకృతి అనే అంశాలపై సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కవులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

నేటి నుంచి అథ్లెటిక్స్ పోటీలు

- హైదరాబాద్‌కు బయలుదేరిన జిల్లా జట్టు



జిల్లా జట్టుతో సంఘం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్

మహబూబ్‌నగర్ క్రీడలు: రాష్ట్రస్థాయి 4వ అంతర్‌జిల్లా అథ్లెటిక్స్ పోటీలు శని, ఆదివారాల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్నారు. శుక్రవారం జిల్లాకు చెందిన అండర్ 14, 16, 18, 20 విభాగాలలో ఎంపికైన బాలబాలికలు హైదరాబాద్ బయలుదేరివెళ్లారు. అథ్లెటిక్స్ సంఘం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ బాలబాలికలను అభినందించారు. జట్టు మేనేజర్ జానయ్య, పీఈటీ జగదీష్, పి.శ్రీనివాస్, చిరంజీవి, శ్రీనుయాదవ్ పాల్గొన్నారు.

నేడు గ్రంథపాలకుల దినోత్సవం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: గ్రంథపాలకుల దినోత్సవాన్ని శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా గ్రంథాలయ కార్యదర్శి మనోజ్ కుమార్ తెలిపారు. ముఖ్యఅతిథిగా ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. గ్రంథపాలకులు వేడుకల్లో పాల్గొనాలని రాష్ట్ర గ్రంథాలయ చైర్మనX ఆహ్వానం పంపించారన్నారు.

పదోన్నతులలో రిజర్వేషనX కల్పించాలి

- బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు
- ప్రధాని మోదీని కలిసిన ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు



ప్రధానికి వినతిపత్రాన్ని ఇస్తున్న బీసీ ఉపాధ్యాయ సంఘం నాయకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : పదోన్నతుల్లో బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రిజర్వేషనX కల్పించేలా పార్లమెంట్‌లో చట్టం చేయాలని బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు కోరారు. శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి పలువురు బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించినట్లు కృష్ణుడు 'ఆంధ్రజ్యోతి'కి ఫోనX ద్వారా వెల్లడించారు. దీనిపై ప్రధాని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. బీసీలకు అన్ని విధాల న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.అదేవిధంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేసినట్లు వెల్లడించారు. ఉపాధ్యాయులకు సంబంధించి 18 ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను సమస్యలు పరిష్కరించినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నరేందర్, నాయకులు నరేష్, అభిలాష్‌యాదవ్, రాజేందర్, నీలా వెంకటేష్, పృధ్వి పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి కృత్రిమ కాలు అందజేత



కృత్రిమ కాలు అమర్చుతున్న డాక్టర్ రాంకిషనX

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): జనరల్ ఆస్పత్రిలో శుక్రవారం వనపర్తిజిల్లా పానX గల్‌మండలం మమదాపూర్ గ్రామానికి చెందిన నిర్మలా అనే దివ్యాంగురాలికి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంకిషనX ఉచితంగా కృత్రిమ కాలు అందించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ చాలా మంది ఆస్పత్రిలో ఉన్న క్యాలిపర్ సెంటర్ గురించి తెలియకపోవడంతో వినియోగించుకోవడం లేదన్నారు. కృత్రిమ కాలు, చేతులు అవసరం ఉన్నవారు తమను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

24లోపు దరఖాస్తులు చేసుకోండి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిగ్రీ, పీజీ, డిప్లమా కోర్సులకు ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ఈ నెల 24లోపు దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.బి.జైనాబ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా అపరాధ రుసుముతో అక్టోబర్ 5లోగా చెల్లించుకోవచ్చని సూచించారు.ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'గత ఏడాది ఖర్చుల లెక్కలు అందించండి'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గత ఏడాది (2016- 17) కేజీబీవీలలో ఖర్చు చేసిన నిధుల వివరాలను అందజేయాలని ఎఫ్ఏఓ శశిధర్ రెడ్డి సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీఎస్ఎస్ఏ మీటింగ్ హాల్‌లో ఉమ్మడి జిల్లాలోని 65 కేజీబీవీల స్పెషల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా గత ఏడాది కేజీబీవీలకు వచ్చిన నిధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అధికారులు ఖాజామైనొద్దిన్ , ఎక్సైజ్ అధికారి అస్తర్‌ఖాద్రి, ఎస్ఓలు పాల్గొన్నారు.

త్వరితగతిన పూర్తి చేయండి: డీఈఓ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సంబంధించి చైల్డ్‌ఇన్ ఫో ఆధార్ నమోదును రెండుమూడు రోజుల్లో పూర్తి చేయాలని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్‌ను డీఈఓ సోమిరెడ్డి ఆదేశించారు. శుక్రవారం డీఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ సంఘాల నాయకులు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్‌తో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు, కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

'సమస్యలను పరిష్కరించాలి'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూనాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని డిమాం డ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యక్షులు కార్తీక్, సాయికుమార్, కోశాదికారి అంజి, నాయకులు నర్సింహ, రాములమ్మ, శ్రీను, మన్యం, తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం'

రాజేంద్రనగర్: రాష్ట్రంలో బీసీలు వివక్షకు గురవుతున్నారని డీసీసీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు జి.రాజేందర్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్భాటంగా చేయించిన కుటుంబ సమగ్ర సర్వేలో రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉన్నారని తేలితే, ఆ వివరాలను తొక్కి పెట్టారిన గుర్తు చేశారు, జ నాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డీసీసీ సీనియర్ ప్రధాన కార్యదర్శి సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు లక్ష్మణ్‌యాదవ్, పట్టణ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు గోనెల విజయకుమార్, ధన్వాడ మండల పార్టీ అధ్యక్షుడు నరహరి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణశుక్రవార పూజలు

మహబూబ్‌నగర్ టౌన్: శ్రావణమాసం శుక్రవారాన్ని పురస్కరించుకుని పట్టణంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, వాసవీమాత, అనంత లక్ష్మి గార్డెన్ , రేణుక ఎల్లమ్మ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కొత్తగంజ్ లక్ష్మినర్సింహ్మాస్వామి ఆలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. పూజల్లో వేద పండితులు, ఆలయ చైర్మన్ కొత్త చంద్రశేఖర్, కరుణ అంజమ్మ, సునందతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రైవేటు ఆస్పత్రిలో యువతి మృతి

- వైద్యుల నిర్లక్ష్యమేనంటూ బంధువుల ఆరోపన

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో శుక్రవారం చికిత్సపొందుతూ యువతి మృతిచెందింది. ఇందుకు వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ మృతురాలి బంధువుల ఆసుపత్రి ఎదుట ఆందోళన చేశారు. హన్వాడ మండలం చిన్నదర్పల్లి గ్రామానికి చెందిన సోనూ(21) తమ బంధువుల వాహనంపై వెళ్తుండగా కింద పడిపోయింది. తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావం కావడంతో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొచ్చారు. అయితే చికిత్స పొందుతూ ఆ యువతి మృతిచెందింది. కాని తలకు గాయమై రక్తస్రావమవుతున్నా వైద్యులు పట్టించుకోలేదని, నిర్లక్ష్యంగా వైద్యం అందించడంతో మృతి చెందిందని మృతురాలి బంధువులు, గిరిజన సంఘాల నాయకులు ఆ ఆసుపత్రి ఎదుట ఆందోళన చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని గొడవను సద్దుమనిగింపజేశారు.

'సేవా కార్యక్రమాలను విస్తరించాలి'

మహబూబ్‌నగర్ టౌన్: వాసవీక్లబ్ సేవా కార్యక్రమాలను విస్తరించాలని క్లబ్ గవర్నర్ జూలూరి రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక వాసవీ క్లబ్ పలు సేవా కార్యక్రమాలను చేపట్టింది. అందులో భాగంగా కోయినగర్ ప్రాథమిక పాఠశాలలో గాంధీ విగ్రహం ఆవిష్కరణ, పేద విద్యార్థికి రూ. 10 వేల నగదు, పలు పాఠశాల్లో నోటు బుక్కులు, బ్యాగులు, స్పోర్ట్స్ కిట్ ప్రదానం, పాఠశాల ఆవరణలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో డిస్ట్రిక్స్ ప్రధాన కార్యదర్శి గుబ్బ ఆంజనేయులు, సభ్యులు కలిమి చెర్ల రమేష్, విర్యాల రా మే శ్వర్, కోట్ర శ్రీనివాస్, కోట్ర శిరీష, గుద్దేటి శివప్రసాద్ పాల్గొన్నారు.

పూలకు భలే గిరాకీ

- గడియారం చౌరస్తాలో అన్ని రకాల పూలు లభ్యం
- పెళ్లిళ్లు, శుభకార్యాలు, కార్ల డెకరేషన్ కు విరివిగా కొనుగోలు



గడియారం చౌరస్తాలో వెలసిన పూల దుకాణాలు

మెట్టుగడ్డ: ఒకప్పుడు పూజలు చేయడానికే పూలను వాడేవారు. కాని ఇప్పుడు పెళ్లిళ్లు, పేరంటాలు, ఫంక్షన్లు ఇలా ఏ కార్యం చేయాలన్నా పూలు తప్పనిసరి అయ్యింది. దీంతో పూలకు కూడా గిరాకీ విపరీతంగా పెరిగింది. పూల వ్యాపారానికి సీజన్ తో పని ఉండదు. ఏ సీజన్ లోనైనా పూలు అవసరమవుతాయి. అయితే వ్యాపారస్తులు కూడా ప్రజల అభిరుచులకు అనుగుణంగా అన్ని రకాల పూలను తెచ్చి అమ్ముతున్నారు. పట్టణంలోని గడియారం చౌరస్తా వద్ద ఈ పూల దుకాణాల సముదాయం ఉంటుంది. న్యూటౌన్ , పాతబస్టాండు ప్రాంతాల్లో కూడా పూల విక్రయాలు జరుగుతున్నాయి. ఇక్కడ అన్ని రకాల పూలు లభ్యమవుతాయి. పెళ్లిళ్ల సీజన్ , అయ్యప్ప, శివమాల ధారణ సీజన్ లో పూలకు భలే గిరాకీ ఉంటుంది. మహిళలు తలలో పెట్టుకునే పూల జడలు, పూలు కూడా ఇక్కడ దొరుకుతాయి. సీజన్ లో పూల రేట్లు కూడా ప్రియంగా ఉంటాయి. కిలో పూలు రూ. 150 నుంచి రూ. 250 వరకు కూడా విక్రయిస్తారు. అయితే ఇటీవల కొన్ని ఆర్టిఫిషియన్ పూలను కూడా తయారు చేసి అమ్ముతున్నారు. హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా ఇక్కడే అన్ని రకాల పూలు దొరుకడం వలన ప్రజలు పూల దుకాణాలంటే నేరుగా గడియారం చౌరస్తాకు వెళ్తున్నారు. పూలతో చేసే డెకరేషన్లలో కూడా ఎన్నో రకాలు ఉంటాయి. ఇందులో మ్యారేజ్ మంటపాలు, రిసెప్షన్ , వెల్‌కమ్ బోర్డు లు, బ్యాక్‌గ్రౌండ్ స్టేజ్ డెకరేషన్ , కార్ డేకరేషన్ లు ఉంటాయి. అదేవిధంగా పూలలో కూడా ఎన్నో రకాలు ఉన్నా యి. అందులో జర్‌బరా, ఆర్కిట్, ఫార్మేషన్ , లైట్స్, డెట్, మ్యారీగోల్డెన్ బంతిపూలు, చామంతి, ఆస్కట్, మల్లెపూలు, రోజాపూలు, ఉంటాయి. ఒక్కో కార్ డెకరేషన్ కు రూ. 2,500 నుంచి రూ. 5వేల వరకు కూడా వసూలు చేస్తున్నారు. వీటితో పాటు పూలదండలు, బొకేలు కూడా స్థానికంగా దొరుకుతున్నాయి. అయితే సీజన్ ను బట్టి పూల ధరలలో కూడా మార్పు ఉంటుంది.



పూల దండాలు కడుతున్న వ్యాపారి

జనన, మరణాల నమోదు రిపోర్టును

వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి

- వీసీలో ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్: జిల్లాలో 18 - 19 ఏళ్ల యువ ఓటర్లు ఎంత మంది ఉన్నారో వివరాలతో పాటు గత మూడు సంవత్సరాల జనన, మరణాల నమోదును రిపోర్టును కూడా ఈసీఈ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని రాష్ట్రా ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్ సూచించారు. శుక్రవారం కమిషనర్ హైదరాబాద్ నుంచి ఉమ్మడి రాష్ట్రాల జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల ప్రకారం ప్రతి జిల్లాలో నూతన ఓటరునమోదు, ఈవీఎంలు భద్రపరచడానికి గోదాముల ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భారతీయ పౌరుడై ఉండి ఇతర దేశాలలో ఉద్యోగానికి వెళ్లిన వారికి ఓటు హక్కు వినియోగించుకునేందుకు స్పెషల్ డ్రైవ్‌ఎన్ రోల్‌మెంటు చేయాలని సూచించారు. ఎన్నికల ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ కె.శివకుమార్‌నాయుడు మాట్లాడుతూ జిల్లాలో స్పెషల్ డ్రైవ్ ద్వారా కళాశాలలోని 18 - 19 సంవత్సరాల విద్యార్థులకు ఓటు యొక్క ప్రాధాన్యతను వివరించామన్నారు. కార్యక్రమంలో ఇంచార్జీ డీఆర్ఓ కె.వెంకటేశ్వర్లు, సి.సెక్షన్ సూపరింటెండెంట్లు ఉదయ్‌కుమార్, సంబంధిత సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

'చట్టాలపై అవగాహన పెంచుకోవాలి'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకో వాలని సీనియర్ సివిల్‌జడ్జి జిల్లాన్యాయసేవ సంస్థ కార్యదర్శి శ్రీ విద్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో గృహహింస చట్టాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. కా ర్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువత చట్టాల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ పుల్లయ్య, బార్ అసోసియేషన్ అద్యక్షులు అనంతరెడ్డి, న్యాయవాదులు రవికుమార్ యాదవ్, జూనియర్‌కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

'విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు చర్యలు'

మహబూబ్‌నగర్ కలెక్టరేట్: ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు రూ. రెండు కోట్ల ఖర్చు చేయనున్నామని కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ తెలిపారు. శుక్రవారం రెవెన్యూ సమావేశపు మందిరంలో డీఈఓ సోమిరెడ్డి అధ్యక్షతన కోయిలకొండ, మరికల్, ధన్వాడ, నారాయణపేట మండలాల ఎంఈఓలు క్లస్టర్ పాఠశాలల హెడ్‌మాస్టర్లతో 3ఆర్, ఐఈసీలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ 1, 2, 3 తరగతుల వారిగా ప్రతి విద్యార్థి బహుముఖ సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. అందుకుపై మండలాలను పైలెట్ ప్రాజెక్టు క్రింద తీసుకోవడమైనదన్నారు. మండలాన్ని ఇండియన్ ఎడ్యుకేషన్ కలెక్టివ్ (ఐఈసీ) స్వచ్ఛందసంస్థ దత్తత తీసుకున్నదన్నారు. ప్రతి విద్యార్థిలో క్వాలిటీ ఎడ్యుకేషన్ పెంపొందించాలన్నారు. అందుకు రూపొందించిన ఐఈసీ ప్రణాళికలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మూడు ఏళ్ళ ఈ ప్రాజెక్టుకు రూ. 2కోట్లు ఖర్చు చేయనున్నారన్నారు. నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి 20 లక్షల రూపాయలు విరాళం ఇచ్చారని ఐఈసీ సంస్థ వారు రూ. 52 లక్షలు ఇచ్చారని కలెక్టరేట్ సీబీఎఫ్ ఫండు నుంచి కోటి 28 లక్షలు ఇచ్చినట్లు కలెక్టర్ చెప్పారు.

- 190 స్కూల్స్‌ను ఇంగ్లీష్ మీడియంలోకి కన్వర్షన్ చేయమని చెప్పాను. ఈ ప్లాన్ ఏమైందని క్లస్టర్ హెడ్ మాస్టర్‌లను ప్రశ్నించగా ఆంగ్లము బోధించే ఉపాధ్యాయులు లేరని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రైమరి విద్యార్థులే కదా తెలుగు మీడియం ఉపాధ్యాయులు ఆంగ్లం బోధించలేరా అని ప్రశ్నించారు. సమావేశంలో ఐఈసీ ప్రతినిధి ఈశ్వరయ్య, ఏఎంఓ హేమచంద్రుడు ఉన్నారు.

మరోసారి భిక్షాటనకు పంపించం

- కలెక్టర్‌ను వేడుకున్న బుడగజంగం కులస్థులు

మహబూబ్‌నగర్‌కలెక్టరేట్: మా పిల్లలు ఇంటి ముందు ఉంటే ఐసీడీఎస్ అధికారులు పట్టుకపోయి స్టేట్‌హోమ్‌లో పెట్టారని బండమీదిపల్లికి చెందిన బుడగ జంగం పెంటయ్య, కొడుకు సుబ్బయ్య కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్‌కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌కు వచ్చి కలెక్టర్‌ను కలిశారు. తమ పిల్లలను భిక్షాటనకు పంపలేదని వారికి కుట్టు శిక్షణను ఇప్పిస్తున్నామని పెంటయ్య తెలిపారు. ఆధార్‌కార్డులో వారి వయస్సు తక్కువ పడిందన్నారు. వారిద్దరు మేజర్లేనని తెలిపారు. అధికారులు ఊరికే పట్టుకెళ్లారని తెలిపారు. వెంటనే మా పిల్లలను వీడిపించాలని కలెక్టర్‌ను కోరారు.

ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పదిహేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

రక్షించుకుందాం !

WORLD elephant DAY
August 12th

- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉపజాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.


టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.


నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!



చుక్కలు కలపండి



సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?


పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలోమీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▸ ....
2. రుపుమ ▸ ....
3. పిపులు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▸ ....
2. RHUS ▸ ....
3. SLEA ▸ ....

జవాబులు

చెప్పగలరా? : పగలు **జంతర్‌మంతర్ :** 1. చిలుక 2. మరుపు 3. పిలుపు **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ

2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4

3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4

4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26

5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18

6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు

7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణి కుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సవమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు


8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు

9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462

10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 65 బి) 92 సి) 48 డి) 64



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9

12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం

13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు

14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు

15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile

16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J

17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W

18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యధాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S

19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం

20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం

21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు

22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు

23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°

24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం

25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు

27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు

28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు

29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త

30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు

32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు

33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు

34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు

35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B

36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6

38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు

టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఎబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

వయసు: 55 ఏళ్లు మించరాదు

అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్‌ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్లు మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31

దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7

చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001

వెబ్‌సైట్: www.tscab.org

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

స్పాట్‌లైట్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ **'టైమ్'** క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేట్, నాన్ ఇన్విజిలేట్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేట్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.

రిజిస్ట్రేషన్ లింక్:
http://www.time4education.com/local/articlecms/page.php?id=1030

వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి




ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఏయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్**‌ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటోమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్**‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

- అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
- రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
- ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
- SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00
- రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
- సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
- శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
- శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
- నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
- రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
- రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
- శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
- శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
- సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15
- స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
- సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
- వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
- అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
- సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
- విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
- కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
- శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
- సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
- యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
- శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
- ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

- ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15
- ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40
- ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
- ASIAN RADHIKA MOVIEPLEX కాప్రా 10.40,1.25,4.30,10.30
- ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
- ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40
- PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45
- PVR CINEMAS INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00
- PVR CINEMAS RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10
- PVR CINEMAS CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00
- PVR CINEMAS FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00
- INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40
- INOX 10.00,1.00,4.05,7.10,10.15
- BIG Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25
- BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20
- Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20
- Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20
- Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00
- TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50
- Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30
- MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00
- ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
- BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30
- ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15
- GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30
- - వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25
- SVC ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

SUPERHIT.. నేడే చూడండి



PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00

PVR CINEMAS INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR CINEMAS CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25

PVR CINEMAS FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20

INOX M.P. Mall - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10

ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15

ASIAN RADHIKA MOVIEPLEX 10.30,4.20,7.20,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15

ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25

GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20

SVC కరీంనగర్ - 11.15,7.40,10.25

S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,6.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

- PRASADS 10.15,1.15,4.15,7.15,10.15
- PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20
- PVR RK COMPLEX బంజారాహిల్స్ - 1.20,1.05,7.45
- PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30
- PVR FORUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40
- INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15
- INOX R.P. Mall Kachiguda ఎ/సి - 10.10,4.05,10.00
- Big Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50
- Big Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20
- Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55
- Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35
- Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40
- ASIAN SPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30
- ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40
- ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40
- ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20
- Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20
- MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40
- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15
- MULTIPLEX BVK L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00
- ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35
- GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30
- SVC - కరీంనగర్ 11.00,7.45,10.40
- S2 CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

- **మల్లికార్జున** - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
- SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM
- SVC **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30
- **కోణార్క్** - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

- **పద్మావతి** కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30
- **శివపార్వతి** - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15
- **శ్రీరాములు** - మూసాపేట 11.30,2.30,6.30,9.30
- **లక్ష్మీకళ** - మూసాపేట 11.30,6.20,9.30
- **సినీటౌన్** - మియాపూర్ 11.00,2.30,6.00,9.30
- **శివ** ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
- **షా** ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15
- **రాఘవేంద్ర** కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
- **మంజు** - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
- SVR **శివశక్తి** - కాప్రా 11.00,2.00,6.00,9.00
- **భుజంగ** - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
- **ఇంద్ర** - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
- **లక్ష్మీకళ** - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
- **సెన్సేషన్** సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
- **శ్రీరమణ** కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
- **శ్రీకృష్ణ** ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

- **సెలక్ట్** - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
- **విష్ణు** - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
- **గెలాక్సీ** - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
- **విజేత** - బోరబండ 11.00,2.00,6.00,9.00
- **BR హైటెక్** - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
- **రామకృష్ణ** - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
- **SV సినీస్క్వేర్** - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
- **సాయిరాజా** - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
- **మెట్రో** - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
- **శ్రీప్రేమ** - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
- **కృష్ణ** సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
- **స్వప్న** ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
- **జగదాంబ** - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
- **జ్యోతి** - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
- **కృష్ణ** సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15
- **మహేశ్వరి** - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
- **వెంకటేశ్వర** - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

మార్కెట్ యార్డుల్లో త్వరలో క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్‌లు

నారాయణపేట: మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణపేట, దేవరకద్ర మార్కెట్ యార్డుల్లో త్వరలో క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు కానున్నాయి. జాతీయ మార్కెట్ల అనుసంధానం (ఈనాం)లలో ఎంపికైన మార్కెట్లను మాడల్ మార్కెట్లుగా తీర్చి దిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. మార్కెట్ యార్డులకు రైతులు తెచ్చే సరుకులను గ్రేడింగ్ చేసేందుకు క్వాలిటి టెస్టింట్ చేయనున్నారు. ఇందులో భాగంగానే ఇప్పటికే జిల్లాలోనే ప్రప్రథమంగా బాదేపల్లి మార్కెట్ యార్డులో ఈనాంను ఆరంభించారు. 2016, జూలైలో నారాయణపేట మార్కెట్ యార్డులో ఈనాం విధానాన్ని ప్రవేశపెట్టారు. కాగా జిల్లాలోని బాదేపల్లి, మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ఈనాం విధానంతో పాటు ఆయా మార్కెట్ యార్డుల్లో ప్రత్యేకంగా కేంద్రం నుంచి వచ్చిన ఐదుగురు సిబ్బంది ఆయా మార్కెట్‌లకు వచ్చే వివిధ ధాన్యాలను ఈనాంలో అనుసంధానం చేసి రైతులు మెరుగైన ధరలకు విక్రయించుకునే విధంగా వెసులుబాటును కల్పించారు. ఈ రెండు మార్కెట్‌లలో గత ఖరీఫ్ సీజన్ లో వరి, వేరుశనగ, మొక్కజొన్న, కందులు తదితర పంటలకు సంబంధించి ఈనాం అములుతోపాటు క్వాలిటి టెస్టింగ్ ల్యాబ్‌లలో రైతులు తెచ్చిన ధాన్యం పరిశీలించి ధరల నిర్ణయానికి పంట నాణ్యతను బట్టి సిఫారస్తు చేస్తున్నారు. రైతుపేరు, లాట్ నంబర్, ఎన్ని బస్తాలు, ధాన్యం వివరాలు, నాణ్యత, తదితర సమగ్ర వివరాలను ఆన్ లైన్ లో ఈనాం ద్వారా పొందు పరుస్తున్నారు. కాగా దేవరకద్ర, నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో త్వరలోనే క్వాలిటి టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. నారాయణపేట యార్డులో గతఏడాది జూలైలోనే ఈనాం విధానం ప్రారంభం కాగా ఆరంభంలో వరి పంటను మాత్రం ఈనాంలో ఉంచి క్రయవిక్రయాలు జరిపారు. మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్ చొరవతో ఈనాంలో యార్డుకు వచ్చే అన్నీ పంటలు కందులు, పెసర, గుర్రం శనగలు తదితర పంటలను ఆన్ లైన్ లో క్రోడీకరించి రైతులకు మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నారు. స్థానిక యార్డులో ఎన్ ఎఫ్‌సీఎల్ సంస్థ నుంచి అనాలసిస్ట్ చెన్నారెడ్డి విధులు నిర్వహిస్తుండగా కంప్యూటర్‌లలో ఆన్ లైన్ అనుసంధానం చేస్తున్నారు. ఇటీవలే యార్డుకు 4ఎలక్ట్రానిక్ కాంటాలు వచ్చాయి. ఈ విషయమై ఆంధ్రజ్యోతి మార్కెటింగ్ ఏడీఎం భాస్కరయ్యను ప్రశ్నించగా దశలవారి ప్రక్రియలో భాగంగా త్వరలో దేవరకద్ర, పేట మార్కెట్ యార్డుల్లో క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు అవుతాయన్నారు. ఇప్పటికే జిల్లాలోని బాదేపల్లి, మహబూబ్‌నగర్ మార్కెట్ యార్డుల్లో క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్‌లు కొనసాగుతున్నాయన్నారు.



చక్రాపూర్‌లో భూసర్వే నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

పూర్తి సమాచారంతో భూసర్వేకు వెళ్లండి

- కలెక్టర్ రొనాల్డ్‌రోస్
- చక్రాపూర్‌లో ఇంటింటి భూసర్వే పరిశీలన
- పాఠశాల వద్ద మొక్కలు నాటిన కలెక్టర్

మూసాపేట: స్పష్టమైన వివరాలు వద్ద పెట్టుకొని భూములకు సంబంధించిన ఇంటింటి సర్వే చేపట్టాలని, సమాచారం లేకుండా గ్రామాలకు వస్తే గందరగోళం ఏర్పడుతుందంటూ కలెక్టర్ రొనాల్డ్‌రోస్ రెవెన్యూ అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం ఆయన మూసాపేట మండలంలోని చక్రాపూర్ గ్రామంలో క్షేత్రస్థాయి అధికారులు చేస్తున్న ఇంటింటి భూసర్వేను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. భూయజమానుల ఇంటి వద్దకు తీసుకెళ్లిన వ్యక్తిగత భూవివరాలు తనిఖీ చేశారు. సర్వే చేయడానికి ఏఏ రికార్డులు తీసుకొచ్చారు, ఏవిధంగా వివరాలు సేకరిస్తున్నారు? అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఖాస్రాపహాని, 1బి రికార్డుల్లో ఉన్న విస్తీర్ణానికి పట్టాదారుపాస్ పుస్తకాల్లో ఉన్న విస్తీర్ణానికి తేడా ఉంటే ఏవిధంగా సరిచేస్తారు అని ఆరా తీశారు.

అనంతరం కలెక్టర్ గ్రామస్థులు, విద్యార్థులతో కలిసి స్థానిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, నీళ్లు పోశారు. మొక్కలను బాధ్యతతో సంరక్షించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అక్కడేఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడి నులిపురుగుల నివారణ మందుల పంపిణీ, రుబెల్లా మాత్రల పంపిణీ విషయాలపై ఆరా తీశారు. కలెక్టర్ వెంట డీఆర్‌డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, ఎంపీడీఓ నర్సింగరావు, ఈఓపీఆర్‌డీ ప్రభాకర్, స్థానిక సర్పంచX చెన్నమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు నక్క శిరీష తదితరులున్నారు.



పాఠశాల వద్ద మొక్క నాటి, నీరు పోస్తున్న కలెక్టర్



మార్చురీని పరిశీలిస్తున్న టీఎస్ఎంఐడీసీ అధికారులు, సూపరింటెండెంట్

జనరల్ ఆసుపత్రి ఆధునికీకరణపై పరిశీలన

- జిల్లాకు వచ్చిన తెలంగాణ ఆర్కిటెక్చర్లు
- కలెక్టర్, జిల్లా వైద్యాధికారులతో సమావేశం

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): జనరల్ ఆసుపత్రి ఆధునీకరణపై రాష్ట్ర ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ అధికారులు శుక్రవారం ఆసుపత్రిని పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ అధికారులు శుక్రవారం ఇక్కడి జనరల్ ఆసుపత్రికి వచ్చారు. ముందుగా కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌తో, జిల్లా వైద్యాధికారులతో సమావేశం నిర్వహించి ఆధునీకరణ పనులపై చర్చించారు. ఏఏ ప్రాంతాల్లో ఆధునీకరణ పనులు చేయాలనే విషయాలపై చర్చించారు. అనంతరం జనరల్ ఆసుపత్రికి వచ్చి ఆధునీకరణ పనులపై సర్వే చేశారు. ఆసుపత్రి ముఖద్వారం, లేబర్ రూం, ఆవరణలో గార్డెX , మరికొన్ని వార్డులకు సంబంధించి ఇంటీరియల్, ఎక్స్‌టీరియర్ డిజైన్లు మార్చేలా ప్రణాళికలు తయారు చేసుకున్నారు. అంతేకాకుండా, ఇందుకు సంబంధించిన ఫొటోలు కూడా తీసుకొని వెళ్లారు. వారి వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాంకిషX , ఆర్ఎంవో డా.శ్రీనివాసరాజ్ తదితరులున్నారు.

అన్ని సౌకర్యాలతో మార్చురీ ఆధునికీకరణ

జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాంకిషX

జనరల్ ఆసుపత్రిలోని మార్చురీ గదిని అన్ని సౌకర్యాలతో ఆధునికీకరించనున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాంకిషX తెలిపారు. శుక్రవారం మార్చురీలో ఆధునీకరణ పనులను టీఎస్ ఎంఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రస్తుతం నూతనంగా మార్చురీ గది నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఈ నెలలో పూర్తిస్థాయిలో ఆధునీకరించిన మార్చురీ గది అందుబాటులోకి వస్తుందన్నారు. అదేవిధంగా శవాలను భద్రపర్చేందుకు మూడు ఫ్రీజర్‌లు మాత్రమే ఉన్నాయని, కొత్తగా ఫ్రీజర్ల అవసరముందన్నారు. సమావేశంలో టీఎస్ఎంఐడీసీ ఈఈ పాండురంగ విఠల్, డీఈ రామచంద్రుడు, తదితరులు ఉన్నారు.



సాయం సంధ్యవేళ ఇంద్రధనస్సు కనువిందు

నారాయణపేట పట్టణ శివారులో శుక్రవారం సాయంత్రం ఆకాశంలో ఇంద్రధనస్సు చూపరులను ఆకట్టుకున్నది. సాయంసంధ్యవేళ మేఘావృతమైన ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడింది. దీంతో చూపరులను ఇది ఎంతగానో ఆకట్టుకున్నది.

\- ప్రవీణ్, విలేకరి
నారాయణపేట రూరల్

రిజర్వాయర్ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

- సబ్ కలెక్టర్ కృష్ణాదిత్యా

ఊట్కూర్: సంగంబండ రిజర్వాయర్ నిర్మాణం ద్వారా భూములు, ప్లాట్లు కోల్పోయిన వారికి తగిన పరిహారం ఇచ్చి న్యాయం చేస్తామని నారాయణపేట సబ్ కలెక్టర్ కృష్ణాదిత్యా రైతులతో అన్నారు. శుక్రవారం సాయంత్రం ఊట్కూర్ తహసీల్దార్ కార్యాలయంలో సంగంబండ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు, ప్లాట్లు కోల్పోయిన మక్తల్ మండలం సంగంబండ రైతులతో ఆయన మాట్లాడారు. మక్తల్‌లో నిర్వహించాల్సిన సమావేశం ఇతరులు వచ్చి గొడవ చేసే అవకాశం ఉందనే కారణంగా ఊట్కూర్‌లో ఏర్పాటుచేశారు. రెవెన్యూ అధికారులతో ముంపు పరిహారం వివరాలు, ఇతర సమాచారం తెలుసుకున్నారు. అనంతరం రైతులందరిని ఊట్కూర్‌కు పిలిపించి వారితో చర్చించారు. ప్రతి ప్లాటుకు స్క్వైర్ యార్డుకు రూ.20 వేల నుంచి రూ.30వేలు చెల్లించాలని, వ్యవసాయ భూములకు అధిక పరిహారం ఇవ్వాలని రైతులు అధికారులను కోరారు. డిమాండ్లను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చేస్తామని సబ్‌కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో మక్తల్, ఊట్కూర్, దామరగిద్ద తహసీల్దార్లు ఓంప్రకాశ్, తిరుపతయ్య, బాలాజీ ఉన్నారు.

బీపీఎల్ కింద ఉన్న ప్రతి స్త్రీకి బతుకమ్మ చీర

- జిల్లాలో 4,61,234 మంది గుర్తింపు
- పంపిణీ ప్రక్రియ సెప్టెంబర్ 18 నుంచి 22లోపు పూర్తి చేయాలి

మహబూబ్‌నగర్, కలెక్టరేట్: తెలంగాణ పండుగలలో బతుకమ్మ పండుగను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. పండుగకు గాను బీపీఎల్ కింద ఉన్న కుటుంబాల ఆడపిల్లలకు (స్త్రీలకు) ఉచితంగా బతుకమ్మ పండుగ చీరలను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. కాగా, చీరలను నిల్వ ఉంచేందుకు గ్రామాల వారీగా గోదాములను గుర్తించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో చీరల పంపిణీపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బీపీఎల్ కింద (తెల్ల రేషX కార్డుదారులు) 4,61,234 మంది స్త్రీలు ఉన్నారని (18 ఏళ్లు నిండి ఆపైన ఉన్నవారు) తెలిపారు. సిరిసిల్ల చేనేత కార్మికుల నుంచి నేరుగా జిల్లా కేంద్రానికి చీరలు రవాణా కానున్నాయని, జిల్లా కేంద్రం నుంచి నేరుగా గ్రామాలకు రవాణా చేసి గుర్తించిన గోదాముల్లో నిల్వ చేయాలని తెలిపారు. అందుకు గ్రామాల్లో పంచాయతీలు లేదా పాఠశాలలో నిల్వ చేసేందుకు గోదాములను గుర్తించాలని అధికారులను



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

ఆదేశించారు. ఈ పంపిణీ కార్యక్రమం సెప్టెంబర్ 18 నుంచి ఐదురోజుల పాటు నిర్వహించి పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని తెలిపారు. ఇందుకోసం చేనేత, డీఆర్‌డీఓ శాఖల వారు కోఆర్డినేషX చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి, మెప్మా పీడీ గోపాల్‌నాయక్, డీఈఓ సోమిరెడ్డి, డీఎస్ఓ శారదప్రియదర్శిని, డీఎం బిక్షపతి, ఏడీ హ్యాండ్లూమ్, తిరుమలరావు, మున్సిపల్ కమిషనర్ దేవ్‌సింగ్‌నాయక్, డీపీఎం మార్కెటింగ్ నాగమల్లిక తదితరులు పాల్గొన్నారు.



వికసించిన బ్రహ్మకమలం

హిమాలయ పర్వతాల్లో పుష్పించే అరుదైన బ్రహ్మకమలం ఆత్మకూర్ షిర్డిసాయి బాబా ఆలయంలో వికసించింది. గురువారం రాత్రి 11:30 నిమిషాలకు బ్రహ్మకమలం మొగ్గ వికసించడం ప్రారంభించగా 12 గంటలకు పూర్తి స్థాయిలో వికసించింది. అక్కడే ఉన్న ప్రధాన అర్చకులు వికసించిన పుష్పానికి హారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు చేశారు. 14 సంవత్సరాలకు ఒక్కసారి మాత్రమే పుష్పించే బ్రహ్మకమలాన్ని దర్శించుకోవడానికి ప్రజలు బారులు తీరారు. అరుదైన ఈ పుష్పం ఎంత తొందరగా విచ్చుకుంటుందో అంతే తొందరగా ముడుచుకోవడం ప్రత్యేకం.

- ఆత్మకూర్




పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



జర్నీ Journey

ఆదివాసీలే.. ఆరాధ్య దైవాలు



- తుదిశ్వాస వరకు చెంచుల కోసమే జీవిస్తా
- వారి హక్కుల కోసం అంకితభావంతో పనిచేస్తా
- టీచర్ కావాలనుకొని డాక్టర్‌నయ్యాను
- చెంచులోకం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రాంకిషన్

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : కుటుంబసభ్యులతో హాయిగా జీవించగలిగే జీతం.. అసోసియేట్ ప్రొఫెసర్‌గా హోదా.. వీటన్నిటికంటే తాను ఎంచుకున్న మార్గమే గొప్పదనుకున్నారు. అడవి బిడ్డలకు అండగా ఉండాలనుకున్నారు. ప్రకృతి, ఆదివాసీలు వేరు కావనుకున్నారు. వారి హక్కుల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయనే మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంకిషన్. బాల్యం, విద్యాభ్యాసం, కుటుంబం, జీవితాశయం తదితరాలపై ఆంధ్రజ్యోతితో ముచ్చటించారు. ఆ వివరాలు...



చెంచుల హక్కుల సాధనకు కలెక్టరేట్‌కు చేస్తున్న పాదయాత్రలో డాక్టర్ రాంకిషన్

ఇమామ్‌సాబ్ వద్ద పెద్దబాలశిక్ష

లింగాల మండలం అప్పాయిపల్లి మాస్వగ్రామం. నల్లమల అటవీ ప్రాంతంలో కనీస సదుపాయాలు లేని కుగ్రామం మాది. కృష్ణాబాయి, శ్రీకృష్ణాజీ దంపతులకు 1967, జూన్ 25న నాల్గవ సంతానంగా జన్మించాను. నా ప్రాథమిక విద్యాభ్యాసమంతా అప్పాయిపల్లిలోనే ఇమామ్‌సాబ్ వద్ద కొనసాగింది. నాల్గవ తరగతిలో జడ్చర్లలోని ఆదర్శ విద్యానిలయంలో చేరాను. ఆ తర్వాత తాడూరు మండలం పాపగల్‌లో మా మేనమామ వద్ద ఉంటూ ఐదవ తరగతి, ఆరు నుంచి తొమ్మిది వరకు తిమ్మాజిపేటలో చదువుకున్నాను. పదవ తరగతిలో లింగాల ప్రభుత్వ పాఠశాలలో చేరిన నేను మహబూబ్‌నగర్‌లోని బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాను. ఆ తర్వాత జడ్చర్లలో డిగ్రీ, గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్, ఉస్మానియాలో ఎంఎస్ పూర్తి చేశాను. అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఉన్న నేను మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రిలో ప్రస్తుతం సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను.

పులి అడ్డం వచ్చింది

ఎలాంటి రవాణ, వైద్య సదుపాయాలూ లేని మా స్వగ్రామం అప్పాయిపల్లిలో మా అన్న నర్సోజీని పాము కాటేసింది. ఆయనను ఎద్దులబండిలో లింగాలకు తీసుకువెళ్తుండగా దారిలో బండికి పులి అడ్డంగా వచ్చింది. ముందుకు కదిలే పరిస్థితి లేకపోయింది. దీంతో మా అన్న వైద్యసహాయం అందక మృతి చెందారు. మా అన్న లాంటి అనేక మంది చెంచులు, గ్రామీణ ప్రాంత ప్రజలు సరైన సమయంలో వైద్య సదుపాయం అందక మృత్యువాత పడుతున్న సంఘటనలు నన్ను కలిచివేశాయి. దీంతో నా అభిప్రాయం మారింది. అడవి బిడ్డల కష్టాలు నన్ను కదిలించాయి. వారిని ఆదుకొనేందుకు వైద్యవృత్తి చేపట్టాలని సంకల్పించుకున్నాను. ఆ దిశగా నేను వేసిన అడుగులు, కన్న కలలు సాకారమయ్యాయి. గాంధీ మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసించిన నేను 1994లో మొట్టమొదటిసారి 58 మంది డాక్టర్లతో అప్పాయిపల్లిలో మెగా వైద్యశిబిరం నిర్వహించాను. అప్పటి నుంచి ఇప్పటివరకు చెంచులకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తినప్పుడల్లా నా వంతు కర్తవ్యంగా సేవలందిస్తూ వస్తున్నాను.

జీవిత లక్ష్యం

ఆదివాసీ ప్రజల హక్కుల కోసం ఉద్యమించడం. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లాగానే చెంచు రిజర్వ్ ఏర్పాటు చేయాలని నిజాం కాలంలో హైమన్ డార్ఫ్ ఇచ్చిన నివేదిక ప్రకారం నిజాం నవాబు జారీ చేసిన ఉత్తర్వులు అమలయ్యేలా చూడడం. పర్యావరణంలో చెంచులను కూడా భాగస్వాములను చేసి ప్రత్యేక ప్యాకేజీల ద్వారా ఆ జాతిని కాపాడడం.

జీవిత సహచరి తోడ్పాటు ఎన్నటికి మరువలేను

నాగర్‌కర్నూల్‌కు చెందిన జ్యోతిబాయితో 1993, మార్చి 13న నా వివాహం జరిగింది. ప్రత్యేక మనస్తత్వం కలిగిన నాకు ఆమె అందించిన, అందిస్తున్న తోడ్పాటు ఎప్పటికి మరిచిపోలేను. నిజంగా ఆమె సహకారం లేకపోతే నా ఆశయసాధన అంత సులువు కాదు. నాతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలల్లో పాల్పంచుకుంటూనే కుటుంబ బాధ్యతలన్నింటినీ ఆమే స్వయంగా చూసుకుంటోంది. కుటుంబ వ్యవహారాలతో పాటు పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. నల్లమలలో నేను చెంచుల కోసం ఎలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టినా తానూ పాల్పంచుకుంటోంది.

తుది శ్వాస వరకు..

ప్రకృతి ఒడిలో జీవిస్తున్న చెంచుల సంక్షేమం కోసం తుదిశ్వాస వరకు పనిచేస్తాను. అందుకు నా జీవితాన్ని ధారపోయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. చెంచుల జీవన స్థితిగతులు అణువంతైనా మార్పు తీసుకురాగలిగితే నా జన్మ ధన్యమైనట్లే భావిస్తాను. చెంచుల సమస్యలతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు చెంచులోకమనే సంస్థను ప్రారంభించి, నేను గౌరవఅధ్యక్షుడిగా కొనసాగుతూ, పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. అటవీ హక్కుల చట్టం అమలు కోరుతూ 1996లో జరిగిన ఉద్యమంలో కీలక భూమిక నిర్వహించాను. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రెడ్‌క్రాస్, ప్రభుత్వ డాక్టర్ల సంఘం, ఇతర స్వచ్ఛంద సంస్థల ద్వారా మాకు చేతనైన సహాయం చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2016 నుంచి బౌరాపూర్‌లో మల్లయ్య, భ్రమరాంబల కల్యాణాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం మా పోరాటాల ఫలితమే. చెంచుల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడంతో పాటు ఆదిమ జాతి ఆనవాళ్లను భవిష్యత్తు తరాలకు కళ్లారా చూపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలనేదే నా అభిలాష.

చెంచులే నా ఆరాధ్య దేవతలు

నేను పుట్టి పెరిగిన వాతావరణం కల్లా కపటం లేని చెంచుల అమాయకత్వం వారి పట్ల నాకు అభిమానాన్ని పెంచాయి. ప్రకృతి గురించి ఆలోచించే చెంచుల మనస్తత్వం నన్ను ఎంతగానో కట్టిపడేసింది. స్వార్థం లేని చెంచుల జీవితానికి వెన్నుదన్నుగా నిలవాలనే నా సంకల్పానికి వామపక్ష భావజాలం కూడా తోడయ్యింది. విద్యార్థి దశలో ఉన్నప్పటి నుంచే వామపక్ష విద్యార్థి సంఘంతో నాకున్న ప్రత్యక్ష సంబంధాలు పేదల పక్షపాతిగా మార్చాయి. భౌతిక వాదాన్ని నరనరాన జీర్ణించుకున్న నేను చెంచులనే నా ఆరాధ్య దైవాలుగా మలుచుకున్నాను.

ప్రొఫైల్

పేరు: డాక్టర్ ధర్మాకారి రాంకిషన్
పుట్టినతేదీ : 25 జూన్, 1967
తల్లిదండ్రులు : శ్రీ కృషాబాయి, కృష్ణాజీ
పుట్టినప్రదేశం: అప్పాయిపల్లి గ్రామం, లింగాల మండలం
భార్య : జ్యోతిబాయి
కుమారుడు : ఆకాష్ (ఇంటర్ ఫస్టియర్)
కూతురు : వెన్నెల (ఎంబీబీఎస్ నాల్గవ సంవత్సరం)

టీచర్ కావాలనుకొని..

అప్పాయిపల్లిలో ఇమామ్‌సాబ్ వద్ద పెద్ద బాలశిక్ష పూర్తి చేసిన నేను నాలుగవ తరగతిలో జడ్చర్ల ఆదర్శ పాఠశాలలో చేరేందుకు వెళ్లాను. అప్పుడు ప్రధానోపాధ్యాయుడు నా ప్రతిభను పరీక్షించారు. వారిచ్చిన పుస్తకాలను అవలీలగా చదవడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. నాలుగవ తరగతిలో కాదు, నీకు పదవ తరగతిలో కూడా ప్రవేశం తీసుకునే అర్హత ఉందంటూ కితాబునిచ్చారు. దాంతో నాకు ఉపాధ్యాయ వృత్తి పట్ల బాగా గౌరవం పెరిగింది. ఉపాధ్యాయుడిని కావాలనుకున్న నేను అనూహ్య పరిణామాల నేపథ్యంలో డాక్టర్ కావాల్సివచ్చింది.

ఎందుకంత ఆత్రం..

- టార్గెట్‌లు పూర్తి చేయడానికి కు.ని చికిత్సలు
- వైద్యం వికటించి నెల వ్యవధిలో ఇద్దరు మృతి
- ఆరోగ్య పరిస్థితి బాగా లేకున్నా ఆపరేషన్లు చేస్తున్న వైనం
- హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉండటంతో ఇబ్బందులు
- పోస్ట్ ఆపరేటివ్ వార్డులోనే ఆరోగ్య పరిస్థితి తలకిందులు
- లక్ష్యాలు పూర్తి చేయడానికి వివాదాస్పదమవుతున్న వైద్యారోగ్యశాఖ



నిండిన చెత్తబుట్టలను తీసివేయని దృశ్యం

(ఆంధ్రజ్యోతి, వనపర్తి):జిల్లాల విభజనకు ముందు అంతంత మాత్రంగానే అందిన వైద్యసేవలు, విభజన తర్వాత చాలా మెరుగపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా వైద్యారోగ్యశాఖపై దృష్టి పెట్టడం, ముఖ్యంగా మాతాశిశు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులు కూడా పెరిగాయి. అయితే విభజన తర్వాత వనపర్తి ఆస్పత్రి ఏరియా నుంచి జిల్లాస్థాయికి అప్‌గ్రేడ్ చేశారు. రోగుల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. కానీ అందుకు తగ్గట్లుగా వైద్యులు, సిబ్బంది, సౌకర్యాలు మెరుపడలేదు. దీంతో చికిత్సలు చేయడమే తప్పా తర్వాత డిశ్చార్జ్ రోజు మాత్రమే చెకప్ చేస్తున్నారు. డెలివరీ, కు.ని ఆపరేషన్ల తర్వాత రోజువారీ చెకప్‌లు ఉండటం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. ఇందుకు వైద్య సిబ్బంది అందుబాటులో లేరు. కానీ లక్ష్యాలను చేరుకోవడం కోసం అడ్డగోలుగా సిజీరియన్లు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఆరోగ్యం నిలకడ లేకపోవడమే కారణం?

శస్త్రచికిత్స నిర్వహించాలనుకున్న వ్యక్తికి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండాలి. ఆపరేషన్‌కు అతడి శరీర పరిస్థితి, బ్లడ్ లెవల్స్ సహకరిస్తేనే చికిత్స చేయాలి. అయితే ఇటీవల కాలంలో లక్ష్యాల కోసం పాకులాడుతున్న వైద్యారోగ్యశాఖ అధికారులు ఆరోగ్య పరిస్థితి నిలకడగా లేకున్నా ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తక్కువలో తక్కువ 6నుంచి 7 గ్రాములు ఉండాలి. అంతకంటే తక్కువగా ఉంటే ఇన్‌ఫెక్షన్లు సోకి ప్రాణానికి ప్రమాదం ఏర్పడుతుంది. దీంతోపాటు అప్పటికే సదరు ఆపరేషన్ చేసుకోబోయే వ్యక్తి జ్వరం, ఇతరత్రా వ్యాధులతో ఏమైనా బాధపడుతున్నాడా? ఇటీవల అందుకు తగిన చికిత్స చేయించుకుని ఉన్నాడా? ఉంటే మళ్లీ ఆపరేషన్ తర్వాత వ్యాధి వస్తుందా రాదా? అనే విషయాలను కూడా నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ వ్యాధి ఉంటే హిమోగ్లోబిన్ లేకపోవడంతో వచ్చే ఇన్‌ఫెక్షన్‌తోపాటు వ్యాధి విషమంగా మారి మరణం సంభవించే అవకాశాలున్నాయి. అయితే వనపర్తిలో కొంత నిలకడగా లేకున్నా సరే ఓవైపు లక్ష్యం చేరుకోలేమనే ఆందోళన.. మరోవైపు పేదప్రజలు ఎక్కడికి వెళ్తారనే జాలితో వైద్యాధికారులు ఆపరేషన్లు చేస్తున్నారు. కొన్నిసార్లు కిందిస్థాయి వైద్యులు ఆపరేషన్ వద్దని వారించినా శస్త్ర చికిత్సకు పూనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి పరిణామాల వల్ల కుట్ల వద్ద వాపు రావడం, కడుపు ఉబ్బడం వంటి సమస్యలు ఎదురై ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. మృతుల బంధువుల ఆరోపణల ప్రకారం వైద్యం వికటించిందని చెబుతుండగా కర్ణుడు చావుకి లక్ష కారణాలన్నట్లు అటు వైద్యాధికారుల అనాలోచిత నిర్ణయాలు, ఇటు రోగుల అవగాహన రాహిత్యం, సౌకర్యాల లేమి, సిబ్బంది కొరత మనుషుల ప్రాణాలకు హానీ కలగజేస్తోంది.

ఆపరేషన్ తర్వాతే అసలు సమస్యలు..

లక్ష్యాలను చేరుకోవడానికి ఇబ్బడిముబ్బడిగా జిల్లా ఆస్పత్రిలో శస్త్రచికిత్సలు చేస్తున్నారు. అయితే ఆపరేషన్ తర్వాత సదరు రోగి ఆరోగ్య పరిస్థితిని గాలికి వదిలేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరోగ్య పరిస్థితి నిలకడగా లేకున్నా ఆపరేషన్లు చేస్తుండటంతో పోస్ట్ ఆపరేటివ్ వార్డులో తీవ్రమైన సమస్యలు ఎదురవుతున్నాయి. నిరంతర పర్యవేక్షణకు వైద్య సిబ్బంది అరకొరగానే ఉంటుండటంతో ఇన్‌ఫెక్షన్లు సోకుతున్నా యి. అలాగే వార్డుల చుట్టుపక్కలా అపరిశుభ్రమైన వాతావరణం ఉండటం కూడా ఒక కారణంగా తెలుస్తోంది. శస్త్రచికిత్స చేసుకున్న వ్యక్తి తరపున బంధువులు కూడా శుభ్రత పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే పాదరక్షలతో ఎక్కువగా బ్యాక్టీరియా వార్డుల్లోకి వస్తోంది. ఎప్పటికప్పుడు చెత్తక్లీన్ చేసేందుకు సిబ్బంది, పరికరాలు సరిగా లేవు. బాత్‌రూంలకు, తాగునీటికి సౌకర్యాలు ఉండటం లేదు. ఇప్పటికైనా అవసరం ఉన్న మేరకు సిబ్బంది, సౌకర్యాలు కల్పించడంతోపాటు రోగి తరపు బంధువులు, ఇతరత్రా సిబ్బంది పాదరక్షలు వార్డుల బయటే విడిచి వెళ్లేలా తగ్గిన చర్యలు తీసుకోవాలని, అలాగే డ్రైనేజీలు, వార్డులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని రోగులు కోరుతున్నారు.

మందులు మేమేతెచ్చుకుంటున్నాం..



కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం వచ్చి ఆపరేషన్ చేయించుకున్నాం. కానీ మందులు డాక్టర్లు బయట తెచ్చుకోమని రాసిస్తున్నారు. అన్ని ఉచితమని మాతో ఖర్చులు పెట్టిస్తున్నారు. ఆసుపత్రిలో తాగు నీరు లేదు. మేము బయట కొని తాగుతున్నారు.

- తిరుపతమ్మ, చింతకుంట

బెడ్లపై దుప్పట్లు వేయడం లేదు..



ఆసుపత్రిలో బెడ్లపై ప్రభుత్వం ఇచ్చిన దుప్పట్లను వేయడం లేదు. మేము తెచ్చుకున్న దుప్పట్లనే వేసుకుంటున్నాం. బాత్‌రూమ్‌లు శుభ్రం చేయడం లేదు. తాగడానికి నీరు ఇవ్వడం లేదు. మందులు బయట తెచ్చుకోవాలని రాసి ఇస్తున్నారు.

- లక్ష్మి,శాపూర్, ఘనపూర్ మం

గొర్రెల పథకంలో రాజస్థాన్ రాజసం

- రాజస్థాన్ గొర్రెలపై అధ్యయం చేయాలని ముందే సూచించిన ఆంధ్రజ్యోతి
- కర్ణాటకలో గొర్రెల కొరత ఉండడంతో ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం
- రాజస్థాన్ లో అధ్యయనం చేస్తున్న జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు
- రెండు లక్షల గొర్రెలు లభించే అవకాశం
- నాణ్యమైన ఉన్ని, మాంసం ఉత్పత్తులిస్తాయనే అంచనా
- ఈనెల 14న జిల్లా కలెక్టర్‌కు నివేదిక
- కలెక్టర్ ఆమోదంతో జిల్లా అవసరాలకు కొనుగోలు

(మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ పథకంలో గొల్ల, కురుమలకు అందజేసేందుకు రాజస్థాన్ గొర్రెలను పరిశీలిస్తున్నారు. ఇప్పటికే రాజస్థాన్ లో పర్యటిస్తున్న జిల్లా పశువైద్యాధికారులు, గొర్రెల పెంపకందారుల యూనియన్ నాయకులు అక్కడి గొర్రెల స్థితిగతులు, మంచి, చెడులపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తున్నారు. ప్రాథమిక సమాచారం మేరకు రాజస్థాన్ లోని గొర్రెలు మహబూబ్‌నగర్ వాతావరణానికి సరితూగుతాయని, కర్ణాటక గొర్రెల కంటే బలమైన జాతి గొర్రెలు రాజస్థాన్ లో లభ్యమవుతాయని తెలుస్తోంది. రాజస్థాన్ లో పర్యటిస్తున్న బృందం జిల్లాకు తిరిగి వచ్చిన తర్వాత అక్కడి గొర్రెల పరిస్థితిపై కలెక్టర్‌కు నివేదిక ఇస్తే, దాన్ని ఆధారంగా రాజస్థాన్ లో గొర్రెల కొనుగోలుకు చర్యలు మొదలవుతాయి. జిల్లాలో పంపిణీకి అవసరమైన గొర్రెల కోసం కర్ణాటకలో మాత్రమే కొంటే సరిపోదని, ఇతర ప్రత్యామ్నాయాలు ఆలోచించాలని, ప్రత్యేకించి రాజస్థాన్ గొర్రెలను పరిశీలించాలని ఆంధ్రజ్యోతి ముందస్తుగానే ఏప్రిల్‌లో కథనం ఇచ్చిన విషయం తెలిసిందే. అప్పట్లో ఈ విషయాన్ని కొట్టిపారేసిన అధికారులు పంపిణీ మొదలయ్యాక గొర్రెల కొరత ఏర్పడ్డాక ఎట్టకేలకు రాజస్థాన్ గొర్రెలను పరిశీలించేందుకు నిర్ణయించి, అక్కడి గొర్రెలపై అధ్యయనం చేసేందుకు జిల్లా అధికారులు, పెంపకందార్ల యూనియన్ నాయకులను అక్కడికి పంపారు.

అధిక మాంసం, ఉన్ని ఉత్పత్తికి పెట్టింది పేరు

రాజస్థాన్ లోని గొర్రెలను పరిశీలించేందుకు జిల్లా నుంచి పశువైద్యశాఖ అధికారులు శివానందస్వామి, రషీద్, జిల్లా యూనియన్ పర్సన్ ఇన్ చార్జి శాంతన్నయాదవ్, లింగమయ్యాయాదవ్ రాజస్థాన్ వెళ్లారు. వీరు జోధ్‌పూర్, పాలీ, జాలోర్, అజ్మీర్, నాగోల్, జైసల్మేర్ జిల్లాల్లో అక్కడి పశువైద్యాధికారులతో కలిసి అక్కడి గొర్రెలను పరిశీలించి, అధ్యయనం చేస్తున్నారు. అక్కడి వాతావరణంలో పెరిగిన ఈ గొర్రెలు పాలమూరులో ఎలాంటి ఇబ్బంది లేకుండా మనగలుగుతాయని అంచనా వేస్తున్నారు. ప్రధానంగా రాజస్థాన్ లోని ఈ జిల్లాల్లో మార్వాడీ, జైసల్మేర్, చోకువా జాతుల గొర్రెలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మొత్తం ఈ జిల్లాల్లో 60 లక్షల వరకు గొర్రెల సంపద ఉన్నదని, వీటిలో సుమారు 3లక్షల గొర్రెలు అమ్మేందుకు పెంపకందారులు సిద్ధంగా ఉన్నట్లు అర్థమవుతోందని తెలిపారు. ప్రధానంగా రాజస్థాన్ లోని ఆడగొర్రెలు 35 నుంచి 40 కేజీలు, మగ గొర్రెలు 45 నుంచి 50 కేజీల సగటు బరువు తూగుతున్నాయని అధ్యయనంలో తేలినట్లు తెలిసింది. ఈ గొర్రెల నుంచి ఏడాదికి రెండు సార్లు నాణ్యమైన ఉన్ని తీయవచ్చని, ఒక్కో గొర్రె నుంచి ఉన్ని తీసిన ప్రతిసారీ 2.50 కేజీల ఉన్ని లభ్యమవుతుందన్నారు. గొర్రెల ధరలు కూడా మన పెంపకందారులకు అందుబాటులో ఉన్నాయని, ఒక్కో గొర్రెను రూ.4వేల నుంచి రూ.6వేల లోపు ధరలకు అమ్మేందుకు రాజస్థాన్ పెంపకందార్లు సిద్ధంగా ఉన్నారని అధ్యయనానికి వెళ్లిన యూనియన్ నేతలు చెబుతున్నారు.

కలెక్టర్ అభిప్రాయంపై నిర్ణయం

రాజస్థాన్ లో అధ్యయనానికి వెళ్లిన అధికారుల బృందం తిరిగి వచ్చిన తర్వాత ఈనెల 14, 15 తేదీల్లో కలెక్టర్‌కు అక్కడి గొర్రెల స్థితిగతులపై నివేదిక ఇస్తారు. ఈ నివేదికను పరిశీలించిన తర్వాత కలెక్టర్ ఆదేశాల మేరకు రాజస్థాన్ లో గొర్రెల కొనుగోలుపై తుది నిర్ణయం తీసుకుంటారని, రాజస్థాన్ లో గొర్రెల కొనుగోలుకు సానుకూలత ఉన్నందున దాదాపుగా జిల్లాలోని పంపిణీకి అవసరమైన గొర్రెలను అక్కడి నుంచి కొనుగోలు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వస్తుందని లబ్ధిదారులు ఆశిస్తున్నారు. జిల్లాలో ఈ ఒక్క యేడాదే 27,095 యూనిట్లకు గాను 5,68,575 గొర్రెలను కొనాల్సి ఉంది. ఇందులో తొలుత నిర్ణయించిన ప్రకారం కర్ణాటకలోని కొప్పల్, రాయచూరు జిల్లాలలో ఇప్పటి వరకు కొనుగోలు చేస్తూ వచ్చారు. అయితే జిల్లా అవసరాలకు సరిపోను గొర్రెలు కర్ణాటకలో లభ్యం కాకపోవడం, ఇంకా పెద్దసంఖ్యలో గొర్రెలను పంపిణీ చేయాల్సి ఉండడంతో ఇటీవల సమీక్ష జరిపిన కలెక్టర్ రొనాల్డ్‌రోస్ జిల్లా అవసరాలకు ఇబ్బందిలేకుండా కర్ణాటకతో పాటు తమిళనాడు, రాజస్థాన్ లలోనూ గొర్రెలను పరిశీలించాలని సూచించిన విషయం తెలిసిందే. కలెక్టర్ ఆదేశాల మేరకు కదిలిన జిల్లా యంత్రాంగం ఈ ప్రాంతాల్లో తాజాగా అధ్యయనం చేస్తోంది. ఈ నివేదికల తర్వాత రాజస్థాన్ , తమిళనాడుల్లోని గొర్రెలను కొనాలని నిర్ణయిస్తే జిల్లాలో గొర్రెల పంపిణీ పథకం ఊపందుకుంటుందని భావిస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 6,500 యూనిట్ల వరకు మాత్రమే పంపిణీ కాగా, ఇంకా 20వేల పైచిలుకు యూనిట్లు పంపిణీ చేయాల్సి ఉంది.



గొర్రెలను పరిశీలిస్తున్న జిల్లా పశువైద్యాధికారులు